

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 7 సంచిక : 296 మంగళవారం 29- 09 - 2026 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢీల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







- నమ్మకానికి బదులుగా నమ్మకద్రోహం పెరిగిపోతుంది....
- ప్రభుత్వాలను నమ్మి మోసపోతున్న ప్రజలు.
- నాయకులను నమ్మి నష్టపోతున్న కార్యకర్తలు.
- ఎంతో నమ్మకంగా ఉంటూ అంతే నమ్మకంగా మోసగిస్తున్నారు.
- అధికారం ఎవరికి సొంతం కాదు.
- ఈసీ దగుల్బాజీ నిర్ణయాలన్నీ వెలుగులోనికి రావాల్సిందే.
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఈసీ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్కు కఠిన శిక్షలు తప్పవు.!
- సర్ ప్రక్రియలో సర్వం తప్పులే.!
- రాష్ట్రాలపై కేంద్ర ఎన్నికల కమిషన్ పెత్తనం తక్షణపాటుగా నిర్మూలించబడాలి.
- దేశ ప్రజలు ఈసీని నమ్మితే ఈసీ దేశ ప్రజలను తీవ్రంగా మోసగించింది.
- ప్రజల ప్రశ్నలకు జవాబులు చెప్పలేని స్థితిలో కేంద్ర ప్రభుత్వం.
- దేశ చిత్రపటాన్ని నామరూపం లేకుండా చేస్తున్నారు.

# 'గందరగోళంలో' జ్ఞానేష్ కుమార్



డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

భారతదేశ ముఖచిత్రాన్ని నాశనం చేయడంలో నిమగ్న మైయిపోయిన అధికారులు అందరిని శిక్షించే రోజులు దగ్గర పడ్డాయని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకుంటూ ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న అధికారులను సమాజం దృష్టిలో దోషులుగా నిలబెట్టాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రజలను మోసగిస్తూ ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ముఖం చాటేస్తున్న అధికారులను సూటిగా నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. ఒకప్పుడు భారతదేశ చిత్రపటం ఎంతో గర్వంతో ఉండేదని భారత దేశ జెండా ఎంతో పొగరుతో ఎగురవేయబడేదని కాలక్రమేనా నేటి పరిస్థితులు భారతదేశపు ముఖ చిత్రాన్ని భారతదేశ జెండాను పూర్తిగా అవమానపరిచే స్థితికి చేర్చారని మండిపడ్డారు. కోట్లాది ఓట్లను కొల్లగొట్టడమే కాకుండా వాటి పరిష్కార మార్గాలను ఏర్పాటు చేయడానికి 12 సంవత్సరాల కాలం పడుతుందంటూ పొగరుబోతు సమాధానం చెబుతున్న ఈసీ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దేశ ప్రజలను మోసగించాడన్నారు. జాతీయ ఎన్నికల కమిషన్ అనేది ప్రభుత్వాలతో సంబంధం లేకుండా స్వయం ప్రతిపాదన మీదుగా కొనసాగాల్సి ఉంటుండగా రాజకీయ పార్టీలకు తొత్తులుగా మారి ఎన్నికల కమిషన్ విధానాలను కాల రాయడం అనేది దేశ చరిత్రలో మొట్టమొదటిసారి చూస్తున్నామన్నారు. దానిని దేశద్రోహరంగా పరిగణించాలన్నారు. బెంగాల్లో నిర్వహించబడిన ఎన్నికల్లో తొలగించిన లక్షలాది ఓట్లను తిరిగి చేర్చాలని ప్రతిపాదించినప్పుడే బెంగాల్ ఎన్నికల్లో ఎంతటి ఘోరమైన మోసం జరిగిందో పసిగట్టగలమన్నారు. ఒకానొక సందర్భంలో బెంగాల్ రాష్ట్రం మొత్తం రక్తసిక్తంగా మారిపోయి మతకల్లోలాల మధ్య బుల్డోజర్ దాడులు జరిగాయని వాటన్నిటికీ జ్ఞానేష్ కుమార్ ప్రత్యక్ష బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పలు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో సర్ ప్రక్రియ విధానాన్ని అమలుపరిచి కోట్లాది ఓట్లను తొలగించి బిజెపి పార్టీ గెలవడానికి బహిరంగంగా సహకరించిన విధానం భారతదేశ ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా నాశనం చేసిందని మండిపడ్డారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన కుర్చీలో కూర్చుని భారత రాజ్యాంగానికి విరుద్ధమైన పనులు చేయడానికి జాతీయ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఎంతటి మోసకరమైన పని చేశాడో భారతదేశ ఎన్నికల జరిగే విధానాన్ని గమనిస్తున్న ఇతర దేశాలు నివ్వెరపోతున్నాయి అన్నారు.



### మోసానికే మహా మోసం

దేశ పౌరుని ఓటు ధ్వంసమైతే రాజ్యాంగమే ధ్వంసమైనట్టుగా భావించాల్సి వస్తుందని తీవ్రంగా హెచ్చరించారు. చట్టాల కనుగుణంగా భారత రాజ్యాంగం పని చేయకపోతే దేశంలోని చట్టాలకు చట్టబద్ధత ఎలా ఉంటుందంటూ సూటిగా నిలదీశారు. చట్టాలకే చట్టబద్ధత లేకపోతే మన ప్రజాస్వామ్య సంస్థలు అర్థరహితంగా మారిపోయే ఆస్కారం ఉందని స్పష్టం చేశారు. దేశంలో కోట్ల రూపంలో ఓట్లు మాయమైపోతుండగా రాజ్యాంగ విలువలు పూర్తిగా ధ్వంసమైపోతున్నాయని మండిపడ్డారు. రాజ్యాంగంలోని చట్టాలను ఒక్కొక్కటిని రాజకీయ పార్టీలకు అనుగుణంగా చట్ట సవరణ చేసుకుంటూ వాటిని ఎన్నికల విధాన రూపంలో దేశ ప్రజలపై బలవంతంగా రుద్దడం అధికార దుర్వినియోగంతో పాటు అధికార నేరంగా పరిగణించాలన్నారు. చట్టాలకు తూట్లు పొడిచే విధంగా ఢిల్లీ ప్రాంతంలోని జంతర్మంతల్లో ధర్నా చేస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వ బలగాలు చేస్తున్న దాడులు చూసి ప్రపంచ దేశాలు అసహ్యించుకుంటున్నాయని మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు భాగంగా చట్టాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ప్రభుత్వ అధికారులపై రాజకీయ నాయకులపై జాతీయ ఎన్నికల కమిషన్ పై న్యాయస్థానాలపై ఉంటుండగా అవన్నీ ఒక్కసారిగా భారత రాజ్యాంగ విలువలకు ప్రజాస్వామ్య విలువలకు దేశంలోని చట్టాల విలువలకు వ్యతిరేకంగా పనిచేస్తుండగా దేశ పరిస్థితి మిగతా 2లో..



## మహిళపై క్యాబ్ డ్రైవర్ లైంగిక దాడికి యత్నం!

**హైదరాబాద్, సెప్టెంబర్28, జై భీమ్న్యూస్:**

హైదరాబాద్ శివారులో మహిళల భద్రతపై మరోసారి ఆందోళన కలిగించే ఘటన వెలుగుచూసింది. శంషాబాద్ పరిధిలోని తుండుపల్లి వద్ద గతంలో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిశ ఘటన జరిగిన ప్రదేశానికి సమీపంలో ఓ క్యాబ్ డ్రైవర్ మహిళపై లైంగికదాడికి యత్నించాడు. నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అఘాయిత్యానికి ప్రయత్నించడమే కాకుండా.. బాధితురాలి వద్ద ఉన్న రూ.60 వేల నగదుతో కూడిన బ్యాగును లాక్కొని పరారయ్యాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా దేవరకొండలోని శివాజీనగర్కు చెందిన ఓ మహిళ క్యాబ్లో శంషాబాద్ బయలుదేరింది. కారు తుండుపల్లి వద్ద దిశ ఘటన జరిగిన ప్రదేశానికి సమీపంలోని టోల్ప్లాజా.. మిగతా 2లో..

## తెలంగాణలో బీజేపీకి ప్రాధాన్యం లేదు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్28, జై భీమ్న్యూస్:**

తెలంగాణ అసెంబ్లీకి వెళ్లిన దాని కంటే తాను ఎక్కువగా జైలుకే వెళ్లానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తనను అనేకసార్లు జైలుకు పంపారని పేర్కొన్నారు. 2014 తర్వాత తెలంగాణలో కేసీఆర్ వర్సెస్ రేవంత్గా మారిందని ఆయన చెప్పారు. ఢిల్లీలో నిర్వహించిన 'ది కాన్క్లేవ్ 2026' కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఇండియాస్ నెక్ట్స్ చాప్టర్' అంశంపై మాట్లాడిన ఆయన.. తెలంగాణ రాజకీయాలు, విద్య, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, డీలిమిటేషన్, ఎన్నికల ప్రక్రియల గురించి చర్చించారు. అలాగే తాను కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంపైనా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ప్రారంభంలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ విద్యకు ప్రాధాన్యం ఇచ్చారు. విద్యార్థులకు ప్రస్తుతం నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాల్సిన అవసరం ఉంది. చదువు వల్లే అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించే స్థాయికి చేరుకున్నారు. చదువుకోవడం వల్లే మన్మోహన్ సింగ్ ప్రధాని స్థాయికి, అబ్దుల్ కలాం రాష్ట్రపతి స్థాయికి ఎదిగారు. తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించడమే మా మొదటి ప్రాధాన్యం. అందుకే ప్రైవేటుకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నాం. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యకు, ఆ తర్వాత స్కిల్స్కు ప్రాధాన్యం ఇస్తున్నాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. తెలంగాణలో విద్యార్థి సంఘాల ప్రభావం తక్కువ. రాష్ట్రంలో లెఫ్ట్, రైట్ విద్యార్థి సంఘాలు మాత్రమే ఉన్నాయి. ఎన్ఎస్యూఐ ప్రభావం పెద్దగా లేదు. ఉత్తరాది, దక్షిణాదిలో రాజకీయాల శైలి భిన్నం. ఏబీవీపీలో గెలిచిన విద్యార్థి నేతలు ఆ తర్వాత.. కాంగ్రెస్లో ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్నారు. ఇక్కడ యూనివర్సిటీ, గ్రామ రాజకీయాలు వేర్వేరు. తెలంగాణలో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదు. విద్యార్థి రాజకీయాల్లో ఏబీవీపీ ప్రభావం ఉంటే.. రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రభావం ఉంటుంది. 2006లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి జడ్పీటీసీగా గెలిచా. 2007లో స్వతంత్ర ఎమ్మెల్సీగా విజయం సాధించా. రెండు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించా. అప్పట్లో తెలంగాణలో కాంగ్రెస్, టీడీపీ రెండు పార్టీలే ఉండేవి. ప్రభుత్వంపై పోరాడాలంటే ప్రతిపక్షమే మేలని టీడీపీలో చేరా. టీడీపీ నుంచి 2009, 2014లో ఎమ్మెల్యేగా గెలిచా. 2017లో కాంగ్రెస్లో చేరా. 2019లో ఎంపీగా పోటీ చేసి విజయం సాధించా. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో టీడీపీ ప్రాధాన్యం తగ్గింది. ఏపీలో టీడీపీ నాయకత్వం ఉండటంతో తెలంగాణలో పార్టీ బలహీనపడింది. ప్రజల సూచనతో కాంగ్రెస్లో చేరాలని నిర్ణయించుకున్నా.. మిగతా 2లో..



## పోలీసులను పంపే అవసరం ఏముంది

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, సెప్టెంబర్28, జై భీమ్న్యూస్:**

బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్లో భూములు కోల్పోతున్న బహదూర్పల్లి రైతులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఏమన్నాడు.. మీకు పట్టాలివ్వకపోతే రాళ్లతో కొటుమన్నడు. రేవంత్ రెడ్డి ఏమో ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టుమన్నడు. రైతుల భూములకు పట్టాలు ఇవ్వకపోతే రాళ్లతో కొట్టమని అన్నాడు. మరి ఇప్పుడు ఎవరిని కొట్టాలే.. రేవంత్ రెడ్డిని రాళ్లతో కొట్టాలా.. ప్రకాశ్ గౌడ్ను కొట్టాల్నా అని కేటీఆర్ అడిగారు. మీ ఇండ్ల మీదికి ఏదో పక్క దేశం మీద దండయాత్రకు పోయినట్టు 4వేల మంది పోలీసోళ్లను పంపిండు. నిజంగా నీతి, నిజాయితీ ఉంటే నీ దగ్గర, ప్రభుత్వం దగ్గర కాగితాలుంటాయి. 4 వేల మంది పోలీసులను పంపే అవసరం ఏముందని ప్రశ్నించారు. నిజంగా గవర్నమెంట్ దగ్గర కాగితాలుంటే భూమి వాళ్లదే అనే మాట వాజీబు అయితే అంతమంది పోలీసులను.. మిగతా 2లో..

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
మంగళవారం 29- 09- 2026
www.jaibheemtv.com


# అమిత్ షా వైఖరితో.. ప్రజాస్వామ్యానికి ముప్పు..!

**హైదరాబాద్, సెప్టెంబర్28, జై భీమ్‌న్యూస్:** దేశంలో ఎన్నికల నిర్వహణ, ఎన్నికల సంఘం నిష్పాక్షికతపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. కేంద్రంలోని నరేంద్ర మోదీ, అమిత్ షాల వైఖరితో ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడిందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు వ్యవహరిస్తూ బీజేపీకి అనుకూలంగా మారిందని విమర్శించారు. ఎన్నికల నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఇవాళ హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణలో నిష్పాక్షికత లోపించిందని ఓటర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని పేర్కొన్నారు. దేశంలో ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేలా వ్యవహారాలు జరుగుతున్నాయని ఆరోపించారు.'ఎన్నికల కమిషనర్ల పనితీరుపై అధికారుల్లోనూ అసంతృప్తి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గుతోందన్నది కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఆరోపణగా పేర్కొన్నారు. బిహార్‌లో ఆర్జేడీ, పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల వెనుక ఎన్నికల సంఘం మోసపూరిత వైఖరి ఉందని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత మీనాక్షి నటరాజన్ గెలవాల్సిన రాజ్యసభ స్థానాన్ని కూడా కుట్రపూరితంగా కోల్పోయేలా చేశారని విమర్శించారు. ఓట్ల అక్రమాల ద్వారా ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతోందని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సంఘం తీరుకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమాల ఉద్దేశమని మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు ఇతర పార్టీ నేతలు పేర్కొన్నారు.



## తెలంగాణలో బీజేపీకి ప్రాధాన్యం లేదు

మొదటిపేజీ తరువాయి

రాహుల్ గాంధీని తొలిసారి కలిసినప్పుడు 15 నిమిషాలు మాట్లాడా. ఆ రోజే రాహుల్ గాంధీని నాయకుడిగా నిర్ణయించుకున్నా. ఆయనకు వ్యక్తిగత ఎజెండాలు లేవు.. దేశమే ముఖ్యం.2014 తర్వాత తెలంగాణలో పోటీ కేసీఆర్ వర్సెస్ రేవంత్‌గా మారింది. కేసీఆర్ నన్ను అనేకసార్లు జైలుకు పంపారు. అసెంబ్లీకి వెళ్లిన దానికంటే జైలుకే ఎక్కువసార్లు వెళ్లా. అప్పట్లో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రం, ఏపీలో ఎన్డీఏతో పోరాడాల్సిన పరిస్థితి. రాహుల్ గాంధీ, దిగ్విజయ్ సింగ్, జైరాం రమేశ్ నా శ్రేయోభిలాషులు. విద్యార్థి సంఘం, టీడీపీ, కాంగ్రెస్ నేను ఎక్కడ ఉన్నా దేశం, రాష్ట్రం కోసం పనిచేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లో కొనసాగుతున్నా' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## మహిళపై క్యాబ్ డ్రైవర్ లైంగిక దాడికి యత్నం!

మొదటిపేజీ తరువాయి

వద్దకు చేరుకున్న సమయంలో డ్రైవర్ ఉన్నట్టుండి రూటు మార్చాడు. మహిళను ఆమె గమ్యస్థానానికి తీసుకెళ్లకుండా కొత్వాల్‌గూడ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లినట్లు సమాచారం. అక్కడ మహిళపై లైంగికదాడికి యత్నించాడు. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన బాధితురాలు క్యాబ్ నుంచి కిందకు దిగి కేకలు వేసింది. ఆమె ప్రతిఘటించడంతో పాటు సహాయం కోసం కేకలు వేయడంతో డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. అయితే.. వెళ్లే ముందు మహిళ వద్ద ఉన్న బ్యాగును లాక్కున్నాడు. ఆ బ్యాగులో సుమారు రూ.60 వేల నగదు ఉన్నట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటన అనంతరం బాధితురాలు శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడైన క్యాబ్ డ్రైవర్ ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి గాలింపు చేపట్టారు. నిందితుడిని గుర్తించేందుకు అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.


## పోలీసులను పంపే అవసరం ఏముంది

మొదటిపేజీ తరువాయి

పంపుతావ్ అని ఫైర్ అయ్యారు.బుల్లెట్ ట్రైన్ విషయంలో మనకేం ఎలాంటి వ్యతిరేకత లేదు.. బుల్లెట్ ట్రైన్ రావాల్సిందే.. వచ్చే టప్పుడు వస్తది.. కానీ ఆ పేరు మీద రియల్ ఎస్టేట్ దం దా చేస్తే ఊరుకునేది లేదని కేటీఆర్ హెచ్చరించారు. మీకు పక్కాగానేను పార్టీ తరపున ఇచ్చే మాట సంవత్సరమున్న తర్వాత కేసీఆర్ వస్తారు. మీ అందరి దయతోని వస్తడు.. మీకు మీ పట్టాలు మీకిచ్చి మీ బహదూర్‌గూడలోనే మీటింగ్ పెట్టి ఇదే కార్తీక్ రెడ్డి ఎమ్మెల్యేగా మీకు పట్టాలిస్తడు.. ఏ కార్తీక్ రెడ్డి అయితే ఇవాళ హైకోర్టుకు పోయి మీకు న్యాయం చేసిండో.. ఇదే కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా మీకు పట్టాలిప్పించే బాధ్యత నాదన్నారు.

# పరీక్షల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, సెప్టెంబర్28, జై భీమ్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు టీజీపీఎస్సీ కీలక ప్రకటన చేసింది. వివిధ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్లకు సంబంధించిన 4 నియామక పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించింది. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో అసిస్టెంట్ సైంటిస్ట్ పరీక్ష అక్టోబర్ 24న.. అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పరీక్ష అక్టోబర్ 26న జరగనుంది. రోడ్లు, భవనాల శాఖలో ఏఈఈ (సివిల్) పరీక్షలు నవంబర్ 6, 7 తేదీల్లో.. పాఠశాల విద్యాశాఖలో డీఈఓ, గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-× పరీక్షలు నవంబర్ 12, 13 తేదీల్లో నిర్వహించనున్నారు.తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కీలక అప్డేట్ ఇచ్చింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్లకు సంబంధించిన నియామక పరీక్షల తేదీలను ప్రకటించింది. మొత్తం 4 రకాల పోస్టులకు సంబంధించిన పరీక్షలను అక్టోబర్, నవంబర్ నెలల్లో నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ పరీక్షలన్నీ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలోనే జరుగుతాయని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది.హైదరాబాద్ నుంచి సోమవారం రోజున ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ప్రెస్‌నోట్ విడుదల చేశారు. పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ప్రకటించిన తేదీలను గమనించి తమ ప్రిపరేషన్‌ను అందుకు అనుగుణంగా కొనసాగించాలని కమిషన్ సూచించింది. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులోని అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-××) పోస్టుల భర్తీకి సంబంధించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షను అక్టోబర్ 24వ తేదీన నిర్వహించనున్నారు. ఈ కేటగిరీలో 20 పోస్టులు ఉన్నట్లు షెడ్యూల్‌లో పేర్కొన్నారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డులోనే అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టుల నియామక పరీక్ష అక్టోబర్ 26వ తేదీన జరగనుంది. ఈ పోస్టులకు సంబంధించిన పరీక్ష కూడా సీబీటీ విధానంలోనే నిర్వహిస్తారు. ఈ విభాగంలో 19 పోస్టులకు నోటిఫికేషన్ వెలువడినట్లు అభ్యర్థులకు అందుబాటులో ఉన్న సమాచారం చెబుతోంది.రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బీ)లోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సివిల్) పోస్టులకు సంబంధించిన నియామక పరీక్షను 2 రోజుల పాటు నిర్వహించనున్నారు. నవంబర్ 6, 7వ తేదీల్లో సీబీటీ విధానంలో పరీక్షలు జరుగుతాయి. ఈ కేటగిరీలో 222 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సివిల్) పోస్టులకు సంబంధించిన నియామక ప్రక్రియ కొనసాగుతోంది.



ఇంజినీరింగ్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులు పరీక్ష తేదీలను దృష్టిలో ఉంచుకుని సబ్జెక్టుల వారీగా ప్రిపరేషన్‌ను పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. పాఠశాల విద్యాశాఖలోని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీఈఓ)/గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-× పోస్టులకు సంబంధించిన పరీక్షలను నవంబర్ 12, 13వ తేదీల్లో నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ వెల్ల డించింది. ఈ పరీక్ష కూడా కంప్యూటర్ ఆధారిత విధానంలోనే ఉంటుంది. ప్రస్తుతం టీజీపీఎస్సీ పరీక్షల తేదీలను ప్రకటించింది. పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు, పరీక్షా కేంద్రాల వివ రాలను త్వరలో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచను న్నట్లు కమిషన్ తెలిపింది. అభ్యర్థులు టీజీపీఎస్సీ నుంచి వచ్చే తదుపరి అధికారిక ప్రకటనలను గమనిస్తూ ఉండాలని పేర్కొంది.

డీజీపీ ఆఫీస్ దగ్గర హైడ్రామా.. జేసీ ప్రభాకర్ రెడ్డి వార్నింగ్

వరుసగా అక్టోబర్, నవంబర్ నెలల్లో పరీక్షలు జరగనున్న నేపథ్యంలో అభ్యర్థులకు ఇక పరీక్షల తేదీలపై స్పష్టత వచ్చింది. ముందుగా సిలబస్‌ను విభజించుకుని, ముఖ్యమైన అంశాలపై రివిజన్‌కు సమయం కేటాయించుకోవడం, గత ప్రశ్నపత్రాలను సాధన చేయడం, సీబీటీ విధానంలో మాక్ టెస్టులు రాయడం ద్వారా పరీక్షకు సిద్ధం కావచ్చని కమిషన్ వర్గాలు సూచిస్తున్నాయి. అయితే పరీక్ష సమయం, షిఫ్ట్, కేంద్రం, హాల్ టికెట్ వంటి వివరాలను కమిషన్ త్వరలోనే అధికారికంగా విడుదల చేయనుంది.

## 18 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా ఖాతాలు కీలక వ్యాఖ్యలు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్28, జై భీమ్‌న్యూస్:** 18 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా ఖాతాలను స్వతం త్రంగా తెరవడం, ఉపయోగించడంపై సుప్రీంకోర్టు కీలక వ్యా ఖ్యలు చేసింది. మైనర్లకు చట్టపరంగా ఒప్పందాలు చేసుకునే సామర్థ్యం లేనప్పుడు, సోషల్ మీడియా ఖాతా తెరిచే సమ యంలో ప్లాట్‌ఫామ్ నిబంధనలను అంగీకరించడం ఎలా సా ధ్యమవుతుందనే అంశాన్ని కోర్టు ప్రస్తావించింది. ఈ విష యంలో 18 ఏళ్ల వయోపరిమితిని అమలు చేసేలా చట్టబద్ధమైన నిబంధనలు రూపొందించవచ్చా అనే అంశాన్ని పరిశీలి ంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సుప్రీంకోర్టు ప్రధా న న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ అంశంపై విచారణ చేపట్టింది. న్యాయమూర్తి జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ మాట్లాడుతూ.. సోషల్ మీడియా ఖాతా తెరవాలంటే సంబంధిత ప్లాట్‌ఫామ్ నిబంధనలు, షరతులను అంగీకరించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. భారత ఒప్పందాల చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం మైనర్లకు ఒప్పందం చేసుకునే సామర్థ్యం ఉండదని కోర్టు పేర్కొంది. మైనర్‌తో చేసుకున్న ఒప్పందం ప్రారంభం నుంచే చెల్లుబాటు కాదనే న్యాయపరమైన అంశాన్ని కూడా విచారణలో ప్రస్తావించింది. మైనర్లు స్వతంత్రంగా సోషల్ మీడియా ఖాతాలను తెర వకుండా నిరోధించేందుకు చట్టబద్ధమైన నిబం ధనలు తీసు కురావచ్చా అనే అంశాన్ని పరిశీలించాలని కేంద్రా నికి సుప్రీ ంకోర్టు సూచించింది. 18 ఏళ్లలోపు పిల్లలు డిజిటల్ ప్లాట్ ఫామ్‌లను ఉపయోగించడంపై పూర్తిగా నిషేధం విధిం చాలా లేదా నిర్దిష్ట వయసు వరకు తల్లిదండ్రులు లేదా సంరక్షకుల అనుమతి, పర్యవేక్షణ ఉండేలా నిబంధనలు తీసుకురా వాలా అనే అంశం కూడా చర్చకు వచ్చింది.

# 'గందరగోళంలో' జ్ఞానేష్ కుమార్

మొదటిపేజీ తరువాయి

నమ్మశక్యంకాని రీతిలో నాశనమైపోతుంటే జవాబుదారీతనాన్ని ప్రదర్శించాల్సిన దేశ ప్రధానమంత్రి దేశ కేంద్ర హోం మంత్రి దేశ ఆర్థిక మంత్రి దేశ రక్షణ మంత్రి దేశ విద్యా శాఖ మంత్రి దేశ పరిపాలన శాఖ మంత్రులు నోరు మెదపకుండా పార్లమెంటుకు రాకుండా తప్పించుకు తిరుగుతూ ఎన్నికల కమిషన్ సంస్థను చేతిలో పెట్టుకొని సర్ ప్రక్రియను నమ్ముకుని దేశాన్ని దేశ ముఖచిత్రాన్ని నాశనం చేస్తూ దేశంలో జరుగుతున్న అక్రమాల పట్ల తిరుగుబాటు చేస్తున్న యువతపై భీభత్సంగా దాడులు చేయిస్తున్నారని హెచ్చరించారు.ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో నేపాల్ లాంటి పరిస్థితులు ఏర్పడుతూ ఉండగా బిజెపి ఎంపీలు బిజెపి నాయకులు బిజెపి ముఖ్యమంత్రులు బిజెపి కేంద్ర మంత్రులు దేశ రక్షణ కోసం పోరాటం చేస్తున్న యువతను అర్బన్ నక్సల్స్ గా చిత్రీకరిస్తూ వేరే దేశాలతో పోలుస్తూ అవసరమైతే వాళ్ల జీవితాలను అంతం చేయడం ప్రభుత్వానికి సులభతరం అంటూ హెచ్చరించడం దేశానికి పట్టిన అతిపెద్ద దరిద్రమన్నారు.దేశ యువత పత్రిక సమావేశం నిర్వహిస్తూ దేశంలో జరుగుతున్న జాతీయ ఎన్నికల కమిషన్ అక్రమాలను కేంద్ర ప్రభుత్వ పాలల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను అధికార దుర్వినియోగాలను దేశ ప్రజల నిధులను స్వార్థపూరితంగా కొల్లగొడుతున్న విధానాలను ఆధారాలతో సహా బయటపెడుతున్నప్పటికిని కేంద్ర ప్రభుత్వ పెద్దలు మొద్దు బారిన తరాన్ని ప్రదర్శిస్తున్నారు తప్ప పరిపాలన విధానంలోని మార్పులను తప్పులను దగుల్బాజీ వ్యవహారాలన్నిటిని సరి చేసుకోవడంలో ఎక్కడా ఉత్సాహాన్ని చూపించలేకపోతున్నారని హెచ్చరించారు.కనీసం బిజెపి పార్టీకి చెందిన యువతకు గాని నాయకులకు గాని ప్రజలకు గాని మేలు చేస్తున్నారా అంటే అది కూడా లేదని కేవలం దేశంలోని యువతను నాశనం చేయడం చదువుకు దూరం చేయడం ఉద్యోగాలకు దూరం చేయడం రాజకీయ జెండాలను మోయడం కోసం మతం పిచ్చిలో తిప్పడం ప్రశ్నిస్తున్న వ్యక్తుల కుటుంబాలపై బూతు పురాణాలతో రెచ్చిపోతూ దానిని మతం ముసుగులో దేవుళ్ల కంటగడుతూ దైవభక్తిని ప్రదర్శించడం ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అతిపెద్ద మోసం అన్నారు. దేశంలో ఎవరైనా దైవభక్తిని ప్రదర్శించాలంటే ఇతర వ్యక్తుల మీద వాళ్ల పద్ధతి ఎంతో ఆదర్శంగా ఉండాలని ప్రస్తుతం దేశంలో బీజేపీ నాయకులు ప్రదర్శిస్తున్న పద్ధతులు ప్రపంచ దేశాలు విపరీతంగా చిదరించుకుంటున్నాయని దేశ ప్రజలతో సంబంధం లేకుండా ఎన్నికల్లో గెలుస్తున్నందునే ఇంతటి పొగరుబట్టిన పద్ధతులను పాటిస్తున్నారని హెచ్చరించారు. మోసగాళ్లకే మహా మోసగాళ్లుగా తయారైపోయి దేశాన్ని దేశ ఆర్థిక వ్యవస్థను పీక్కుతింటున్నారని హెచ్చరించారు.

**ప్రతిపక్షాలు పోరాటాలకు సిద్ధం కండి.**

దేశ ఆర్థిక వనరులను దేశ ఆర్థిక సంపదలను దేశ ఖనిజాలను దేశ ప్రజలు చెల్లిస్తున్న పన్నులను ఆర్థిక రూపంలో మటుమాయం చేస్తూ లెక్కలు ఆధారాలు ఏమాత్రం చూపించకుండా రహస్యమైన దందా కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలి పట్ల దేశంలోని ప్రతి రాష్ట్రంలోని ప్రతిపక్ష నేతలందరూ ఐక్యంగా పోరాటం చేస్తూ దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.బిజెపి ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న నిజాయితీపరులు, దేశంలో నిజాయితీపరులైన బ్యూరో కార్డ్ అధికారులు దేశాన్ని రక్షించుకోవడానికి ముందుకు రావాలన్నారు.కేవలం జాతీయ ఎన్నికల కమిషన్ను అడ్డం పెట్టుకొని దేశాన్ని పాడు చేస్తాం అంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ఎంతకాలం దేశ యువతపై దాడి చేస్తారో ప్రజలంతా గమనిస్తూ ఉన్నారని హెచ్చరించారు. దేశం అప్పును 245 లక్షల కోట్ల వరకు పెంచేసి దేశాన్ని దివాలా తీయించిన నేతలందరూ జెట్ క్యాడర్ సెక్యూరిటీతో తిరుగుతున్నారని హెచ్చరించారు.దేశ పాలనలో కొనసాగించిన అక్రమాలన్నీ ఒక్కసారిగా వెలుగులోనికి రాబోతున్నాయంటూ బిజెపి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలతో పాటు అనధికార హోదాలలో కొనసాగుతున్న సంస్థలన్నీ తప్పకుండా మూల్యం చెల్లించుకునే రోజు వస్తుందని హెచ్చరించారు.ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా దేశ ప్రజల ఆర్థిక స్థితిగతులను నాశనం చేస్తూ రాజకీయపరమైన స్వలాభాన్ని పొందుతూ విద్యాసంస్థలను వైద్య సంస్థలను ప్రభుత్వ సంస్థలను పూర్తిగా నాశనం చేయడమే కాకుండా ప్రపంచంలోనే అత్యంత దరిద్రమైన దేశంగా భారతదేశాన్ని తయారుచేసి అత్యధిక జనసంఖ్య కలిగిన భారతదేశాన్ని అత్యంత పేద దేశంగా తీర్చిదిద్దిన ఘనులుగా చరిత్రలో నిలిచిపోతున్నారని మండిపడ్డారు.బ్యాలెట్ ఎన్నికల నిర్వహిస్తే కేంద్ర ప్రభుత్వ నాయకుల బాగోతాలు బయటపడతాయని భయపడుతూ కేవలం సర్ ప్రక్రియనే నమ్ముకుని ఎన్నికలకు వెళ్తున్న బిజెపిని అడ్డుకొని తీరాలని అన్నారు.



లక్షల సంఖ్యలో,కోట్ల సంఖ్యలో దేశ యువత జాతీయ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోసం కటోరమైన పోరాటానికి సిద్ధపడుతుండగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలన్నీ యువతకు సహకరిస్తూ జ్ఞానేష్ కుమార్ ఆగడాలను నియంత్రించాలని గుర్తు చేశారు.ఇప్పటికే జ్ఞానేష్ కుమార్ నిర్వహించిన ఎన్నికల పై,ఎన్నికల్లో ఖర్చు చేసిన సొమ్ము పై, రాజ్యాంగ విరుద్ధమైన కార్యక్రమాలపై, ప్రజాస్వామ్యాన్ని గుప్పిట్లోకి తీసుకొని ఎన్ని కల విధానాల పట్ల మోసగించిన వ్యవహారాలను పరిగణలో నికి తీసుకొని సుప్రీంకోర్టులో కేసు వేయబడగా జ్ఞానేష్ కుమా ర్ కు ఉచ్చు బిగిస్తుందని గమనించిన కేంద్ర ప్రభుత్వం ఒక్క సారిగా ఉలిక్కిపడి అంతర్మదనంలో పడిపోయిందని దానికి ప్రధాన కారణం బెంగాల్ ఎన్నికల్లో జరిగిన ఆధారాలన్నీ పూర్తిగా ధ్వంసం చేయబడడమే కేంద్ర ప్రభుత్వానికి తలనొ ప్పిగా మారిందని హెచ్చరించారు.సర్ ప్రక్రియకు సంబం ధించిన ఆధారాలు లేకుండా,వాటిపై సమాధానాలు చెప్పకుండా ముఖం చేయడమే కాకుండా దబాయిస్తూ మాట్లాడుతున్న జ్ఞానేష్ కుమార్ విధానమే బిజెపి పార్టీ కొంప ముంచబోతుందని జోష్యం చెప్పారు.భారత రాజ్యాంగంపై భారత ప్రజాస్వామ్యంపై భారత చట్టాలపై గౌరవమున్న ప్రతి ఒక్కరు బిజెపి పార్టీ ఆగడాలను ఎండ కట్టడానికి జాతీయ ఎన్నికల కమిషన్ అక్రమాలను బయటకు తీయడానికి కదం తొక్కి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఎన్ని కేంద్ర బలగాలు విద్యార్థి మేధావులను చిత్రహింసలు పెట్టిన ఎన్ని దాడులు చేసిన ఎంత వేధించిన విద్యార్థులు కొనసాగిస్తున్న న్యాయపోరాటాలను మాత్రం ఎవ్వడు ఆపలేడని అది ఎవడి తరం కాదని మరొకసారి హెచ్చరించారు.మట్టుకైతే రాష్ట్రంలో సిద్ధపాటు చేయబడ్డ ఓటర్ల జాబితాను రాష్ట్ర పరిధిలోనే పరిశీలించుకునే హక్కులు భారత రాజ్యాంగం కల్పించిందని కానీ కొత్తగా సర్ ప్రక్రియతో ఆయా రాష్ట్రాల ఓటర్లను చిత్రహింసలు పెట్టడానికి జ్ఞానేష్ కుమార్ ఆడుతున్న డ్రామాలన్నిటిని ఉన్నపాటుగా కట్టడి చేయాలని కోరారు.పలు రాష్ట్రాల్లో కొనసాగుతున్న సార్ ప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయలేకపోతే ఆయా రాష్ట్రాలు ప్రమాదంలో పడే ఆస్కారం ఉందని ఇప్పటికే కోట్ల సంఖ్యలో ఓట్లను తొలగించిన జాతీయ ఎన్నికల కమిషన్ మరికొన్ని పలు రాష్ట్రాల ఓట్లను తొలగించడం కోసం దౌర్జన్యంగా ముందుకు సాగుతుండగా సుప్రీంకోర్టులో వేయబడ్డ కేసు ద్వారా అన్ని రాష్ట్రాలకు సర్ ప్రక్రియను నిలిపివేసే అవకాశం లభించింది అన్నారు.ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలపై ఆయా రాష్ట్రాల జిల్లా కలెక్టర్ లపై రాష్ట్ర పరిధిలోని ఎన్నికల కమిషనర్లపై నమ్మకం లేని జాతీయ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రానున్న కాలంలో కఠినమైన శిక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందన్న సంగతి మర్చిపోకూడదని హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యంపై సమకాలీన చర్చ అవసరం

- రాజ్యాంగ సంస్థలు రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా పనిచేయాలి
- ఆచార్య నరేందర్ కుమార్

**కేయూక్యాంపస్,28సెప్టెంబర్ జైభీమ్ న్యూస్:**
ప్రజాస్వామ్య వ్యవస్థలో సమకాలీన పరిణామాలపై విస్తృత చర్చ అవసరమని న్యూఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఆచార్యులు నరేందర్ కుమార్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం రాజకీయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం విభాగ సెమినార్ హాల్‌లో "సమకాలీన కాలంలో ప్రజాస్వామ్య వైచిత్ర్యాలు" అనే అంశంపై విస్తృత ఉపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య నరేందర్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ప్రజల ప్రయోజనాలకు కేంద్రంగా ఉండాల్సి ఉండగా, ప్రభుత్వాలు కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయని అభిప్రాయపడ్డారు. సామాజిక ప్రజాస్వామ్యానికి అవసరమైన పునాదులు పూర్తిగా ఏర్పడకముందే భారతదేశంలో రాజకీయ




ప్రజాస్వామ్యం ఏర్పడిందన్న డా. బి.ఆర్. అంబేద్కర్ అభిప్రాయాలను ఆయన ప్రస్తావించారు. రాజ్యాంగ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగ సంస్థలు రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా స్వతంత్రంగా పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం రాజకీయ శాస్త్ర విభాగాధిపతి డా. గడ్డం కృష్ణయ్య అధ్యక్షత వహించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంతో పాటు విభాగ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.





## రూ.8 లక్షల వార్షిక వేతనం.. కేయూ విద్యార్థినికి ఉద్యోగం

- అవోగా సొల్యూషన్స్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్‌గా ఎంపిక
- ప్రత్యూషను ఘనంగా సన్మానించిన ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం

**కేయూ క్యాంపస్, 28 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**
కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం విద్యార్థిని గంధం ప్రత్యూష బెంగళూరుకు చెందిన అవోగా సొల్యూషన్స్ సంస్థలో బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్‌గా రూ.8 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధించారు. యూనివర్సిటీ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఆమె ఈ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విభాగాధిపతి పెదమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యూషను ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో కృషి చేసి మంచి ఉద్యోగ అవకాశాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. తనకు ప్రోత్సాహం, సహకారం అందించిన విభాగాధిపతి, అధ్యాపకులు, యూనివర్సిటీ ప్లేస్‌మెంట్ డైరెక్టర్‌కు ప్రత్యూష కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా. చీకటి శ్రీను, డా. ఉమాశంకర్, డా. మోహన్, డా. దేవేంద్రచారి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సభ్యుల ఆర్థికాభివృద్ధే ధ్యేయం..

- 34వ వసంతంలో శ్రీ భక్త మార్కండేయ పరపతి సంఘం

**హసన్‌పర్తి, 28 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**



పేద కుటుంబాలు, చిరు వ్యాపారులకు పరపతి సంఘాలు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని శ్రీ భక్త మార్కండేయ పరపతి సంఘం అధ్యక్షులు కేదాసి వెంకటేశ్వర్లు అన్నారు. హసన్‌పర్తి పరిధిలోని ఎర్రగట్టు గుట్ట వద్ద గల బాలాజీ గార్డెన్‌లో శ్రీ భక్త మార్కండేయ పరపతి సంఘం 34వ వార్షికోత్సవాన్ని అధ్యక్షులు కేదాసి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కనుకుంట్ల సతీష్, కోశాధికారి కేదాసి రాకేష్, కార్యదర్శి దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని సంఘం కమిటీ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులు కేదాసి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ భక్త మార్కండేయ పరపతి సంఘాన్ని 34 సంవత్సరాల క్రితం హసన్‌పర్తిలో ప్రారంభించామని, నేడు 34వ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. సంఘం అభివృద్ధికి సహకరిస్తున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద కుటుంబాల వివాహాలు, చిరు వ్యాపారాలు, ఇతర అవసరాల కోసం సభ్యులకు రూ.1.50 లక్షల వరకు ఒక రూపాయి వడ్డీకి రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ సంఘం మరింత అభివృద్ధి చెందేందుకు సహకరించాలని కోరారు. కోశాధికారి కేదాసి రాకేష్ సంఘం వార్షిక ఆదాయ, వ్యయ లెక్కలను సభ్యులకు వివరించగా, సభ్యులు ఏకగ్రీవంగా వార్షిక బడ్జెట్‌ను ఆమోదించారు. వార్షికోత్సవానికి సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకాగా, నిర్వాహకులు వారికి భోజన వసతి ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సంఘం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలి

- అర్హులైన గ్రాడ్యుయేట్లకు అవగాహన కల్పించాలి : అదనపు కలెక్టర్ ఎన్. రవి

**హన్మకొండ, సెప్టెంబర్ 28 (జై భీమ్ న్యూస్)**
వరంగల్–ఖమ్మం–నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సూచించారు. అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకునేలా అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పట్టభద్రుల నమోదు ప్రక్రియపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, ఓటరుగా నమోదు చేసుకునే విధానం, దరఖాస్తు గడువు తదితర అంశాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. 2023 నవంబర్ 1వ తేదీ కంటే ముందు పట్టభద్రులైన వారు, సంబంధిత ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో స్థానిక నివాసులుగా ఉన్నట్లయితే ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కొత్తగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునే వారు ఫారం--18లో అన్ని వివరాలను పూర్తి చేసి, గెజిటెడ్ అధికారి లేదా నియమిత అధికారి ధ్రువీకరించిన ధ్రువ



పత్రంతో సంబంధిత అధికారులకు సమర్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అర్హులైన పట్టభద్రులకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. సమావేశం అనంతరం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో కొత్తగా నమోదు చేసుకునేందుకు ఫారం--18లో తన గ్రాడ్యుయేషన్ వివరాలతో పూర్తి చేసిన దరఖాస్తును ఈ.వి. శ్రీనివాస్ రావు జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవికి, ఆర్డీవో వెంకటేష్‌కు అందజేశారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డీఎస్. వెంకన్న, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ.వి. శ్రీనివాస్ రావు, రావు అమరేందర్ రెడ్డి, కుసుమ శ్యామ్ సుందర్, నాగబెల్లి రజినీకాంత్, ఎండీ నేహాల్, అంబాల ప్రశాంత్, బస్కె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేబిస్ నివారణపై రైతులకు అవగాహన

**వరంగల్, సెప్టెంబర్ 28 (జై భీమ్ న్యూస్)**
ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా గీసుకొండ మండలం అనంతారం గ్రామంలో రేబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ రైతులకు రేబిస్ వ్యాధి ప్రాముఖ్యత, వ్యాధి వ్యాప్తి, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ సాయికిరణ్ మాట్లాడుతూ ప్రపంచ రేబిస్ దినోత్సవం ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. 2026 సంవత్సరానికి "బలమైన సమష్టి కృషి" అనే నినాదంతో రేబిస్ వ్యాధి నియంత్రణకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కుక్కల ద్వారా మనుషులకు వ్యాపించే రేబిస్ కారణంగా సంభవించే మరణాలను 2030 నాటికి సున్నాకు తగ్గించాలనే ప్రపంచ లక్ష్యాన్ని సాధించేందుకు శాస్త్రవేత్తలు, పశువైద్యులు, రైతులు, గ్రామీణ ప్రజలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా కుక్కలకు సకాలంలో రేబిస్ వ్యాక్సిన్ వేయించడం, కుక్కల ప్రవర్తనలో అనుమానాస్పద మార్పులను గుర్తించడం, కుక్క కాటు జరిగిన వెంటనే బాధితులు వైద్యులను సంప్రదించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. స్థానిక పశువైద్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రేబిస్ వ్యాధి నివారణ, నియంత్రణ చర్యలు, వ్యాధి సోకిన పశు




వులకు అందించాల్సిన చికిత్సపై రైతులకు వివరించారు. రేబిస్ సోకిన జంతువుల లాలాజలంతో ప్రత్యక్షంగా సంబంధం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కుక్క లేదా ఇతర అనుమానాస్పద జంతువు కరిచినప్పుడు గాయాన్ని వెంటనే శుభ్రమైన నీరు, సబ్బుతో బాగా కడిగి, ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించి అవసరమైన టీకాలు తీసుకోవాలని సూచించారు. మనుషులతో పాటు పశువులను కూడా రేబిస్ వ్యాధి నుంచి రక్షించేందుకు ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని పశువైద్యులు తెలిపారు. గ్రామాల్లో రేబిస్‌పై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించడం, కుక్కలకు టీకాలు వేయించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని గణనీయంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ సాయికిరణ్, స్థానిక పశువైద్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన పసుల జానకిరాములు

**హన్మకొండ, 28 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**
కాకతీయ యూనివర్సిటీ జూలజీ విభాగ పరిశోధకుడు పసుల జానకిరాములుకు డాక్టరేట్ లభించింది. ఆయన పరిశోధనను గుర్తిస్తూ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్‌ను ప్రకటించారు. పసుల జానకిరాములు "ఇన్ సిలికో ప్రిడిక్షన్ అండ్ ఇన్ విట్రో వ్యాలిడేషన్ ఆఫ్ యాంటీ--క్యాన్సర్ పొటెన్షియల్ ఆఫ్ కాంపౌండ్స్ ఫ్రమ్ ది సెలెక్టెడ్ మెడిసినల్ ప్లాంట్స్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. కాకతీయ యూనివర్సిటీ జూలజీ విభాగ ఆచార్యులు ఆచార్య ఇస్తారి మామిడాల పర్యవేక్షణలో ఆయన ఈ పరిశోధన చేపట్టారు. హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలం పెంచికలపేట



గ్రామానికి చెందిన డాక్టర్ పసుల జానకిరాములు ప్రస్తుతం పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్, వనపర్తిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (పార్ట్‌టైమ్)గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ సాధించిన సందర్భంగా డాక్టర్ పసుల జానకిరాములును అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందిస్తూ ఆయన భవిష్యత్తులో మరిన్ని పరిశోధన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.






## ఎంజీఎం ఆసుపత్రి భద్రతా ఏర్పాట్లపై ఎస్‌పీఎఫ్ అధికారుల సమీక్ష

- టీజీఎస్‌పీ 4వ బెటాలియన్ అదనపు కమాండెంట్‌గా సి. వంశీ మోహన్ రెడ్డి బాధ్యతలు

**వరంగల్, సెప్టెంబర్ 28 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**
హైదరాబాద్‌లోని చీఫ్ ఆఫీస్ నుంచి మామునూరులోని టీజీఎస్‌పీ 4వ బెటాలియన్‌కు బదిలీపై వచ్చిన అదనపు కమాండెంట్ సి. వంశీ మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీసు శాఖకు సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించారు. ఇదిలా ఉండగా, వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిలో భద్రతా చర్యలపై ఎస్‌పీఎఫ్ పోలీసు ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో ప్రస్తుతం అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. ఆసుపత్రి ప్రాంగణంలో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం ఎస్‌పీఎఫ్ అధికారులు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంజీఎం ఆసుపత్రి భద్రతకు సంబంధించిన అంశాలపై చర్చించారు. పోలీస్ కమిషనర్‌ను కలిసిన వారిలో ఎస్‌పీఎఫ్ కమాండెంట్ కోటేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ భీమా తదితర అధికారులు ఉన్నారు.

## వరంగల్ డీఈఓగా ఎన్. ప్రశాంత్ రెడ్డి



- కరీంనగర్ డీఈఓ కార్యాలయం నుంచి వరంగల్‌కు.. పూర్తి అదనపు బాధ్యతలు

**వరంగల్, 28 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**
వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారిగా ఎన్. ప్రశాంత్ రెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఎసి) అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా పేరుతో సెప్టెంబర్ 28న జీఓ ఆర్‌టీ నంబర్ 175 విడుదలైంది. ప్రస్తుతం కరీంనగర్ జిల్లా డీఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్. ప్రశాంత్ రెడ్డికి వరంగల్ జిల్లా డీఈఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. జిల్లా పరిపాలన సజావుగా కొనసాగేందుకు, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ బాధ్యతలు నిర్వహించనున్నారు. వరంగల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, ప్రభుత్వ విద్యా పథకాల అమలు, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలల నిర్వహణ తదితర అంశాలపై డీఈఓగా ఆయన పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. అలాగే పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుంది. ప్రశాంత్ రెడ్డికి వరంగల్ జిల్లా డీఈఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించడంతో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో జిల్లాలో ప్రభుత్వ విద్య మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా
మంగళవారం 29- 09- 2026
www.jaibheemtv.com







## ప్రజావాణి దరఖాస్తులను
# త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, 18 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన దరఖాస్తులను స్వయంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 220 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ శాఖకు 56, జీడబ్ల్యూఎంసీకి 74, హౌసింగ్ శాఖకు 16, డీఆర్డీఓకు 15, ఇతర శాఖలకు సంబంధించి 59 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్ చేసి, సమస్య తీవ్రతను బట్టి సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుదారులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. రెవెన్యూ, హౌసింగ్, జీడబ్ల్యూఎంసీ, డీఆర్డీఓ శాఖలకు అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి, క్షేత్రస్థాయిలో అవసరమైన పరిశీలనలు చేపట్టి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని, పరిష్కారానికి సంబంధించిన సమాచారాన్ని దరఖాస్తుదారులకు అందించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగంపై నమ్మకం కలిగే విధంగా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జడ్పీ సీఈవో వసంత, డీఎంహెచ్వో డాక్టర్ రాజిరెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విశ్వప్రసాద్తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలన విద్యార్థినికి
# ఘన సన్మానం

**– రూ.8 లక్షల వార్షిక వేతనంతో బెంగళూరులోని అవోగా సొల్యూషన్స్‌లో ఉద్యోగం**



**హన్మకొండ, సెప్టెంబర్ 28 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగానికి చెందిన ఎం.ఏ. ప్రభుత్వ పాలన శాస్త్రం ద్వితీయ సంవత్సరం విద్యార్థిని గంధం ప్రత్యూషకు ప్రతిష్ఠాత్మక ఉద్యోగం లభించింది. కాకతీయ యూనివర్సిటీ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఉద్యోగమేళాలో బెంగళూరుకు చెందిన అవోగా సొల్యూషన్స్ సంస్థలో బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్‌గా ఎంపికయ్యారు. ఆమెకు సంవత్సరానికి రూ.8 లక్షల వేతన ప్యాకేజీతో ఉద్యోగ అవకాశం లభించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విభాగాధిపతి పెదమళ్ల శ్రీనివాసరావు విద్యార్థిని ప్రత్యూషను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ప్రత్యూషను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, పట్టుదలతో చదువుతూ మరిన్ని ఉద్యోగ అవకాశాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రత్యూష మాట్లాడుతూ తనకు ఉద్యోగం సాధించేందుకు సహకరించిన విభాగాధిపతి పెదమళ్ల శ్రీనివాసరావు, అధ్యాపకులు, ప్లేస్‌మెంట్ డైరెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయంలో కల్పిస్తున్న విద్యా, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ మోహన్, డాక్టర్ దేవేంద్రచారితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల
# భద్రతకు అత్యంత ప్రాధాన్యత


**హన్మకొండ, సెప్టెంబర్ 28 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలోని పాఠశాల విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల పరిధిలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను పటిష్టంగా పర్యవేక్షిస్తూ విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. హనుమకొండ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యతో పాటు మౌలిక వసతులపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. విద్యాసంస్థలను క్రమం తప్పకుండా ఆకస్మికంగా తనిఖీ చేసి క్షేత్రస్థాయిలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నప్పటికీ కొన్ని చోట్ల ఫుడ్ పాయిజనింగ్, ఎలుకలు, పాముకాటు వంటి ఘటనలు చోటుచేసుకోవడం పట్ల ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని సీఎస్ ప్రస్తావించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఆహారం తయారీ, ఆహార పదార్థాల నిల్వ, వినియోగంలో నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, పారిశుధ్యం, ఉపాధ్యాయులు-విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల పరిస్థితులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. సాధ్యమైన చోట్ల వంట శాలల ఆధునీకరణ పనులను త్వరగా చేపట్టాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు రూపొందించిన డ్యాష్‌బోర్డ్‌ను కలెక్టర్లు క్రమం తప్పకుండా పరిశీలించాలని సంజయ్ జాజు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుతున్నాయా, ఎక్కడైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలను పరిశీలించి వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో చేపట్టిన మార్పులు, సమస్యల పరిష్కార చర్యలను కూడా పోర్టల్‌లో నిరంతరం అప్‌డేట్ చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు సంబంధించి ఏదైనా ప్రతికూల నివేదిక వచ్చిన వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి అమలు చేస్తోందని, కాస్మెటిక్ ఛార్జీలను ప్రస్తుతం డీబీటీ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు స్నానానికి వెచ్చని నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన దుప్పట్లను ముందుగానే సమకూర్చాలని ఆదేశించారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ విద్యాసంస్థల భవన యజమానులతో కలెక్టర్లు సమావేశమై అవసరమైన మార్పులు, మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతి ఉపాధ్యాయుడికి అవసరమైన శిక్షణ అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక లక్ష యూనిఫారాలు కుట్టేలా చర్యలు చేపట్టాలని, దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సంజయ్ జాజు ఆదేశించారు. యూనిఫాం క్లాత్ ఇప్పటికే జిల్లాలకు చేరినందున కుట్టు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలో చేపట్టిన చర్యలు, సమస్యల పరిష్కార వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో క్రమం తప్పకుండా నవీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులతో మాట్లాడుతూ వచ్చే నెల






అక్టోబర్ 1 నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి బుష్ క్లియరెన్స్ చేయాలని, హాస్టళ్ల పరిసరాల్లో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో పంచాయతీ శాఖ అధికారులు, అన్ని సంక్షేమ శాఖల అధికారులు, హాస్టల్ ప్రత్యేక అధికారులు సమన్వయంతో పాల్గొని హాస్టళ్లను క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దాలని అన్నారు. అలాగే ప్రతి హాస్టల్‌ను అధికారులు తప్పనిసరిగా సందర్శించి మౌలిక సదుపాయాల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా, ఆహారం నాణ్యత ఎలా ఉంది, పారిశుధ్య పరిస్థితులు ఎలా ఉన్నాయి అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, ఆహారం, పారిశుధ్యం, మౌలిక వసతుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో శేషాద్రి, ట్రైనీ కలెక్టర్ రోహిత్ నేత, డీఈఓ గిరిరాజ్ గౌడ్, సంక్షేమ శాఖల అధికారులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల పర్యవేక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెదపూడి మండలాన్ని శాశ్వతంగా
# ముంపు బారి నుంచి కాపాడుతాం

**- ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యం**
**: అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి**

**కాకినాడ, 28 సెప్టెంబర్ 2026(జై భీమ్ న్యూస్)**

తుఫాన్లు, భారీ వర్షాల సమయంలో ప్రతి ఏటా ముంపునకు గురవుతున్న పెదపూడి మండలాన్ని శాశ్వతంగా ముంపు బారి నుంచి కాపాడేందుకు చర్యలు చేపడుతున్నామని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ సమక్షంలో పెదపూడి మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితర అధికారులతో మండలంలో నెలకొన్న ముంపు సమస్యపై ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నాలుగు రోజుల క్రితం తుఫాను ప్రభావంతో పెదపూడి మండలం తీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపారు. ముఖ్యంగా మండల పరిధిలో వేలాది ఎకరాలు ప్రతి సంవత్సరం ముంపునకు గురవుతున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బిక్కవోలు డ్రైన్‌తో పాటు పలు చిన్న డ్రైన్లు, మరో వైపు వెస్ట్ ఏలేరు డ్రైన్ కారణంగా ముంపు సమస్య తలెత్తుతోందని వివరించారు. డ్రైన్లను డ్రెడ్జింగ్ చేయడంతో పాటు నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. అదే సమయంలో గత రెండేళ్లుగా అసెంబ్లీ వేదికగా గోదావరి డెల్టా ఆధునికీకరణ చేపట్టాలని కోరుతున్నట్లు తెలిపారు. జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు సైతం గోదావరి డెల్టా ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్యే తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్యేలు కలిసి ముఖ్యమంత్రి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి, సుమారు రూ.3 వేల నుంచి రూ.3,500 కోట్ల వరకు నిధులు మంజూరు చేసే దిశగా ముఖ్యమంత్రి సమ్మతి పొందినట్లు పేర్కొన్నారు. రబీ పంటల సాగు పరిస్థితులను బట్టి పనులు ప్రారంభించే అంశాన్ని పరిశీలిస్తున్నామని, అవసరమైతే క్లోజర్ పీరియడ్‌ను పొడిగించి ఆధునికీకరణ పనులు చేపట్టే ఆలోచన ఉందన్నారు. పెదపూడి మండలానికి సంబంధించి అన్ని డ్రైన్లను డ్రెడ్జింగ్ చేయడంతో పాటు, డ్రైన్ల అలైన్‌మెంట్ మార్పుల వల్ల నీటి డిశ్చార్జ్‌కు ఏర్పడుతున్న ఇబ్బందులను కూడా పరిష్కరించాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే కలెక్టర్, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్, కూటమి నాయకులు, ప్రత్యేక అధికారి, ఇరిగేషన్ అధికారులు, డ్రైన్ల ఎస్ఈ, ఇరిగేషన్ ఎస్ఈ, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితర అధికారులు పెదపూడి మండలంలో పర్యటించి పరిస్థితిని పరిశీలించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ముంపు సమస్యకు కారణాలు, చేపట్టాల్సిన శాశ్వత చర్యలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. ఆ నివేదికను ప్రభుత్వానికి సమర్పించి అవసరమైన నిధులు, అనుమతులు తీసుకుని పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పెదపూడి మండలాన్ని శాశ్వతంగా ముంపు బారి నుంచి కాపాడటమే తమ లక్ష్యమని, సమస్యను అతి త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పి.జి.ఆర్.ఎస్., రెవెన్యూ క్లినిక్ అర్జీలను
# సకాలంలో పరిష్కరించాలి

**- సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి: ఏఓ ఎం. సుజాత**

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 28 (జై భీమ్ న్యూస్)**

పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించి, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని రాజమహేంద్రవరం ఆర్డీవో కార్యాలయ పరిపాలనా అధికారి (ఏఓ) ఎం. సుజాత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాజమహేంద్రవరం ఆర్డీవో కార్యాలయంలోని పి.జి.ఆర్.ఎస్. హాల్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఆమె ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. పి.జి.ఆర్.ఎస్‌కు సంబంధించి ఒక అర్జీ, రెవెన్యూ క్లినిక్‌కు సంబంధించి మూడు అర్జీలు అందగా, వాటిని సంబంధిత అధికారులకు పంపించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏఓ ఎం. సుజాత మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీపై క్షేత్రస్థాయిలో వెంటనే విచారణ చేపట్టి, సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని సూచించారు. అర్జీలను నాణ్యతతో పరిష్కరించి, పునఃపరిశీలనకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి అందిన అర్జీలను వంద శాతం పరిష్కరించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అర్జీదారులు పూర్తిగా సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని, ఒకే సమస్యతో ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా చూడాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు అధికారులు పాల్గొన్నారు.

## కేయూ జువాలజీ విభాగ పరిశోధకురాలు
# జువ్వాడి మౌనికకు డాక్టరేట్


**హన్మకొండ, సెప్టెంబర్ 28 (జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం జువాలజీ విభాగానికి చెందిన పరిశోధకురాలు జువ్వాడి మౌనికకు డాక్టరేట్ లభించింది. విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఆమెకు డాక్టరేట్‌ను ప్రకటించారు. మౌనిక "టాసర్ పట్టు పురుగు (ఆంథెరియా మైలిట్టా) పేగు సూక్ష్మజీవ సమూహాన్ని ప్రోబయాటిక్స్‌కు మూలంగా వినియోగించడం, బాక్టీరియోసిడల్ వెండి నానో కణాల సంశ్లేషణ, వాటి సూక్ష్మజీవ నిరోధక చర్యలు మరియు కోకూన్ నాణ్యత మెరుగుదలలో వాటి పాత్ర" అనే అంశంపై పరిశోధన చేపట్టారు. జువాలజీ విభాగ ఆచార్యులు ఆచార్య జి. షమితా పర్యవేక్షణలో ఆమె ఈ పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. టాసర్ పట్టు పురుగు పేగులోని సూక్ష్మజీవ సమూహం, వాటి ప్రోబయాటిక్ సామర్థ్యం, వెండి నానో కణాల తయారీ, సూక్ష్మజీవ నిరోధక లక్షణాలు, కోకూన్ నాణ్యత మెరుగుదల వంటి అంశాలపై పరిశోధన నిర్వహించారు. డాక్టరేట్ సాధించిన జువ్వాడి మౌనికను కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేపట్టి శాస్త్రీయ రంగానికి సేవలందించాలని వారు ఆకాంక్షించారు.

# అక్టోబర్ 1న ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

- ఉదయం 6.30 గంటల పింఛన్ల పంపిణీ ప్రారంభం: జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, 28 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్:** బ్యాంకు ఉద్యోగుల సమ్మె విరమించిన నేపథ్యంలో అక్టోబర్ 1వ తేదీన ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లను ఉదయం 6.30 గంటల నుంచే యథావిధిగా పంపిణీ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. పింఛన్ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకుని పంపిణీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో అక్టోబర్ 1న మొత్తం 2,65,945 మంది పింఛన్ లబ్ధిదారులకు రూ.117,21,02,000 పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేయనున్నారు. ఇందుకు అవసరమైన నగదును సెప్టెంబర్ 30వ తేదీన బ్యాంకుల నుంచి పూర్తిస్థాయిలో ఉపసంహరించుకుని, మరుసటి రోజు ఉదయం నుంచే లబ్ధిదారులకు పింఛన్లు అందించేలా అధికారులు చర్యలు చేపట్టారు. పింఛన్ల పంపిణీకి అవసరమైన నగదు అందుబాటులో ఉండేలా సెప్టెంబర్ 30న అన్ని సంబంధిత బ్యాంకు శాఖల్లో తగినంత నగదు నిల్వలు ఏర్పాటు చేయాలని బ్యాంకింగ్ అధికారులకు సూచనలు జారీ చేశారు.

జిల్లాలోని సంబంధిత అధికారులు స్థానిక బ్యాంకు కంట్రోలర్లు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు, బ్యాంకు శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని 100 శాతం నగదు ఉపసంహరణ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఎంపీడీవోలు, మున్సిపల్ కమిష నర్లు, సచివాలయాల సంక్షేమ సహాయకులు తమ పరిధిలోని బ్యాంకు శాఖలకు అవస రమైన నగదు వివరాలను ముందుగానే తెలియజేయాలని సూచించారు. నగదు అవసరాలపై ముందస్తు సమాచారం ఇవ్వడం ద్వారా పంపిణీ సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. మండలాల వారీగా పరిశీలిస్తే అనపర్తిలో 9,825 మంది లబ్ధిదారులకు రూ.4.28 కోట్లు, బిక్కవోలులో 10,143 మందికి రూ.4.36 కోట్లు, చాగల్లులో 8,948 మందికి రూ.3.92 కోట్లు, దేవరపల్లిలో 10,563 మందికి రూ.4.61 కోట్లు, గోకవరంలో 10,060 మందికి రూ.4.47 కోట్లు, గోపాలపురంలో 8,729 మందికి రూ.3.80 కోట్లు, కడియంలో 11,399 మందికి రూ.5.04 కోట్లు, కపిలేశ్వరపురంలో 9,617 మందికి రూ.4.21 కోట్లు, కోరుకొండలో 11,798 మందికి రూ.5.38 కోట్లు పంపిణీ చేయనున్నారు. కొవ్వూరులో 9,697 మందికి రూ.4.24 కోట్లు, కొవ్వూరు పట్టణంలో 3,802 మందికి రూ.1.71 కోట్లు, మండపేటలో 11,370 మందికి రూ.5.07 కోట్లు, మండపేట పట్టణంలో 6,541 మందికి రూ.2.90 కోట్లు, నల్లజర్లలో 11,090 మందికి రూ.4.86 కోట్లు, నిడదవోలులో 9,967 మందికి రూ.4.41 కోట్లు, నిడదవోలు పట్టణంలో 4,061 మందికి రూ.1.83 కోట్లు, పెరవలిలో 9,890 మందికి రూ.4.31 కోట్లు అందించనున్నారు. రాజమహేంద్రవరం పట్టణంలో అత్యధికంగా 27,153 మంది లబ్ధిదారులకు రూ.11.99 కోట్లు, రాజమహేంద్రవరం గ్రామీణ పరిధిలో 19,511 మందికి రూ.8.70 కోట్లు, రాజానగరంలో 15,088 మందికి రూ.6.70 కోట్లు, రంగంపేటలో 8,576 మందికి రూ.3.75 కోట్లు, రాయవరంలో 9,704 మందికి రూ.4.20 కోట్లు, సీతానగరంలో 11,022 మందికి రూ.4.79 కోట్లు, తాళ్లపూడిలో 7,401 మందికి రూ.3.23 కోట్లు, ఉండ్రాజవరంలో 9,990 మందికి రూ.4.43 కోట్లు పింఛన్లుగా పంపిణీ చేయనున్నారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా బ్యాంకుల నుంచి నగదు ఉపసంహరణ, నగదు భద్రత, క్షేత్రస్థాయికి నగదు తరలింపు, లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ వంటి అంశాల్లో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు చేసుకుని అక్టోబర్ 1న ఉదయం 6.30 గంటల నుంచే పంపిణీ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పింఛన్ లబ్ధిదారులకు నిర్ణీత సమయంలో పింఛన్లు అందేలా ప్రతి స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, ఎక్కడైనా సాంకేతిక లేదా ఇతర సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు.



## ప్రజాస్వామ్య పరిరక్షణ నిరసనలో రాయపర్తి కాంగ్రెస్ శ్రేణులు

**రాయపర్తి, సెప్టెంబర్ 28 (జై భీమ్ న్యూస్)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) పిలుపు మేరకు సోమవారం నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ నిరసన కార్యక్రమంలో రాయపర్తి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మండల నాయకులు నిరసనలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల సీనియర్ నాయకుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, తిరుమలాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వశపాక ఎల్లయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తి, ఓటు హక్కు పరిరక్షణ అత్యంత ముఖ్యమైన అంశాలని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సంబంధించి ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ పార్టీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ఓటరు హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలిచేలా పారదర్శకత, జవాబుదారీతనం, రాజ్యాంగబద్ధమైన విధానాలు కొనసాగాలని డిమాండ్ చేశారు. తిరుమలాయపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు సైతం నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువలు, ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు సంఘీభావం తెలిపారు. తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో సెప్టెంబర్ 28న ప్రజాస్వామ్య పరిరక్షణ నిరసనలు నిర్వహించాలని టీపీసీసీ పిలుపునిచ్చిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తదితర రాష్ట్ర నాయకులు కూడా నిరసనలో పాల్గొన్నారు.





## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర

**కమలాపూర్, 28 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)** మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని వైద్యులు సూచించారు. కమలాపూర్‌లోని ఎం.జె.పి. బాలికల పాఠశాలలో "నషా ముక్త్ యువ -- వికసిత్ భారత్ వికసిత్ సంకల్ప్ అభియాన్"లో భాగంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యా ర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ మత్తు పదార్థాల విని యోగం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. అలాగే విద్య, కుటుంబ సంబంధాలు, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థా లకు దూరంగా ఉండటంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండటమే కాకుండా తమ తోటి విద్యార్థులు, కుటుంబ సభ్యులు, సమాజంలోని ప్రజలకు కూడా మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని "డ్రగ్స్‌కు నో చెప్పండి -- ఆరోగ్యంగా ఉండండి, సురక్షితంగా ఉండండి" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, డాక్టర్ అరుణ్ కుమార్, హెచ్ఈఓ రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు బాబు, రాము, ప్రభాకర్, ఎం.జె.పి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గూడూరు జయశ్రీకి ఏదైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత

- ప్రజా, మహిళా సంఘాల నేతలు
- ఇంట్లో బంధించారని ఆరోపణ.. వారం రోజులుగా పెట్రోల్, పురుగుమందు డబ్బాలతో నిరసన
- న్యాయం జరగకుంటే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరిక



**హన్మకొండ, సెప్టెంబర్ 28 (జై భీమ్ న్యూస్)** గూడూరు జయశ్రీకి ఏదైనా జరిగితే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రజా, మహిళా సంఘాల నేతలు హెచ్చరించారు. హనుమకొండ నగరంలో తన అత్త మీరాబాయి, ఆడపడుచులు, వారి భర్తలు తనను గత వారం రోజులుగా ఇంట్లోనే బంధించి బయటకు రానివ్వడం లేదని జయశ్రీ ఆరోపిస్తున్నట్లు వారు తెలిపారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన జయశ్రీ ఇంట్లోనే పెట్రోల్, పురుగుమందు డబ్బాలను తన ముందు పెట్టుకుని తనకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరిస్తూ నిరసనకు దిగడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. ఒక మహిళ తన ప్రాణాలను పణంగా పెట్టి వారం రోజులుగా నిరసన చేస్తున్నప్పటికీ అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం దారుణమని వారు అన్నారు. సోమవారం హనుమకొండలోని జయశ్రీ ఇంటి వద్దకు వెళ్లిన ప్రజా, మహిళా సంఘాల నేతలు ఆమెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ మహిళా అధ్యక్షురాలు మాస్ సావిత్రి, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షురాలు బొర్రా సంపూర్ణ, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం శరత్, రజక సంఘం అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే తదితరులు మాట్లాడుతూ జయశ్రీకి వెంటనే రక్షణ కల్పించి, ఆమెను ఇంటి నుంచి బయటకు తీసుకువచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జయశ్రీని ఇంట్లో బంధించారని వస్తున్న ఆరోపణలపై అధికారులు, పోలీసులు తక్షణమే స్పందించి పరిస్థితిని పరిశీలించాలని కోరారు. అలాగే జయశ్రీకు రక్షణ కల్పించడంతో పాటు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా కమిషన్, మానవ హక్కుల కమిషన్ ఈ ఘటనను సుమోటోగా స్వీకరించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జయశ్రీకి ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు అండగా ఉంటాయని, ఆమెకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి దీప, అధ్యక్షురాలు ఎం. రమాదేవి, ఉపాధ్యక్షురాలు తార, ఎంసీపీఐ(యూ) జిల్లా మహిళా నాయకులు కనుక సంధ్య, మాలోతు ప్రత్యూష, జిడ్డీ రేణుక, వాసం కవిత, గుడిమె ఎల్లమ్మ, ఉప్పుల పద్మ, హనుమాండ్ల రమ, డీవీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు మేకల అనిత, కేడల ప్రసాద్, చాపర్తి కుమార్ గాడ్గే, మాదాసి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక




**హన్మకొండ, సెప్టెంబర్ 28 (జై భీమ్ న్యూస్)** హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 70వ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా స్థాయి క్రీడా పోటీలు, ఎంపిక కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్స్‌లో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన సుమారు 2,000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని అన్నారు.

క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడా కారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ప్రశాంత్, హనుమకొండ పాఠశాలల క్రీడా సమాఖ్య నిర్వహణ కార్యదర్శి వాసుదేవరావు, అండర్-19 ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ శ్రీధర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ హ నుమకొండ జిల్లా శాఖ అధ్యక్షుడు ఏ. ప్రభాకర్ రెడ్డి, మల్యాల దేవేందర్, పీఈటీఏ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కిషన్ నాయక్, దశ్రు నాయక్, శ్యాం ప్రసాద్, టి. రా ముడు, ఎస్. పార్థసారథి, మల్లారెడ్డి సుధాకర్ తదిత రులు పాల్గొన్నారు. అలాగే పావని పీఈటీతో పాటు 14 మండలాలకు చెందిన పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. క్రీడా పోటీలకు హాజరైన క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సుమారు 2,000 మంది క్రీడాకారులకు భోజన వసతితో పాటు తాగునీటి సౌకర్యాన్ని ప్రత్యేకంగా కల్పించారు. క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడంతో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం సందడిగా మారింది.

## నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలి



- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఇబ్బందులను గమనించాలి: సీపీఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్‌రెడ్డి

**హన్మకొండ, సెప్టెంబర్ 28 (జై భీమ్ న్యూస్)** నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ధరలను నియంత్రించి, సరుకులను ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. హనుమకొండ సౌత్ మండల కమిటీ సమావే శం సోమవారం రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో మండల కమిటీ అధ్యక్షుడు మనోహర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జి. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తామని పలు హామీలు ఇచ్చాయని తెలిపారు. అయితే మారుతు న్న వాతావరణ పరిస్థితులు, ఉష్ణోగ్రతల పెరుగుదల, రుతుపవనాల ప్రభావం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని వ్యవసాయ రంగానికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ప్రజల జీవన విధానంలో నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్ ధరలు కీలకంగా మారాయని, ధరల పెరుగుదల కారణంగా రోజువారీ కూలీలు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని పేద ప్రజలు కనీసం కిలో ఉల్లిపాయలు కూడా కొనలేని పరిస్థితి ఏర్పడటం ఆందోళనకరమ న్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబా టులో ఉండేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలు, పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని జి. ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్, కమిటీ సభ్యులు ఇస్లావత్ రవీందర్, జగనాల ఉప్పలయ్య, పకిడే రాణి, చెరుపెల్లి కుమారస్వామి, నకరికంటి సుకర్ణ, యజ్ఞం స్రవంతి పాల్గొన్నారు.

# వృద్ధులకు సైబర్ నేరాలపై అవగాహన

- అపరిచిత లింక్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించొద్దు.. మోసం జరిగితే వెంటనే 1930కు ఫిర్యాదు


హన్మకొండ, 28 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)



వృద్ధుల వారోత్సవాల్లో భాగంగా స్త్రీ, శిశు సంక్షేమం, వృద్ధులు,దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో సుబేదారిలోని రెడ్‌క్రాస్ ఆవరణలో ఉన్న ప్రణామ్ డే కేర్ సెంటర్ హాల్‌లో వృద్ధులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా మోసాలను నివారించవచ్చని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంపై అనుభవం తక్కువగా ఉండటం, పెన్షన్ డబ్బులు బ్యాంకు ఖాతాల్లో ఉండటం, పిల్లలు విదేశాల్లో ఉండటంతో వారి ఫోన్ కాల్స్ కోసం ఎదురుచూడటం వంటి కారణాలతో సైబర్ నేరగాళ్లు వృద్ధులను లక్ష్యంగా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు తొందరపడి స్పందించకూడదని, తెలియని లింక్‌లను క్లిక్ చేయకూడదని, గుర్తుతెలియని యాప్‌లు లేదా ఏపీకే ఫైళ్లను మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవద్దని అధికారులు సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించారు. అనంతరం సైబర్ నేరాల విభాగం సీఐ అశోక్ కుమార్, మానవ అక్రమ రవాణా విభాగం సీఐ రమేష్ కుమార్‌లు సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. కంప్యూటర్, మొబైల్ ఫోన్, ఇంటర్నెట్ వంటి సాంకేతిక సాధనాలను ఉపయోగించి వ్యక్తిగత, ఆర్థిక, భద్రతాపరమైన నష్టాలకు పాల్పడే నేరాలను సైబర్ నేరాలుగా పేర్కొన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పోలీసు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులమంటూ వీడియో కాల్స్ చేసి నకిలీ కేసుల పేరుతో భయపెట్టి డబ్బు లు వసూలు చేసే 'డిజిటల్ అరెస్ట్' మోసా లపై అధికారులు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. చట్టపరంగా 'డిజిటల్ అరెస్ట్' అనే విధానం లేదని, ఏ ప్రభుత్వ సంస్థ లేదా పోలీసు అధికారి ఫోన్ ద్వారా డబ్బులు డిమాండ్ చేయరని స్పష్టం చేశారు. ఇలాంటి కాల్స్ వస్తే భయపడకుండా వెంటనే కుటుంబ సభ్యులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయాలు పెంచుకుని భారీ లాభాలు వస్తాయని నమ్మించడం, నకిలీ వెబ్‌సైట్లు, పెట్టుబడి యాప్‌ల ద్వారా డబ్బులు వసూలు చేయడం వంటి మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. అపరిచితులు చెప్పే మాటలను నమ్మి అనధికారిక వెబ్‌సైట్లు, యాప్‌లలో పెట్టుబడులు పెట్టవద్దని సూచించారు.

ఫేస్‌బుక్, ఇన్‌స్టా గ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఖాతాల ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి బెదిరింపులకు పాల్పడే అవకాశం ఉందని, అందు వల్ల అపరిచిత వ్యక్తులతో ఎలాంటి వ్యక్తిగత, బ్యాంకు, రహస్య సమాచారాన్ని పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వారు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ నేరాల సహాయవాణి నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే సంబంధిత లావాదేవీలను నిలిపివేసి, నష్టపోయిన డబ్బును తిరిగి పొందేందుకు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. వృద్ధులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, సందేశాలు, లింక్‌లు వస్తే స్పందించ కుండా ముందుగా ధృవీకరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, సీఐలు అశోక్ కుమార్, రమేష్ కుమార్, కవిత, సునిత, కళ్యాణి, రవికిరణ్, శ్రావణి, చంద్రమౌళి, యుగేందర్ పాల్గొన్నారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

School Education Department- Full Additional Charge arrangements for the post of District Educational Officer in certain Districts of Telangana State - Orders – Issued.

SCHOOL EDUCATION (SERVICES.I) DEPARTMENT

G.O.Rt.No. 175 — Dated: 28.09.2026.
Read:

From the Director of School Education, Hyderabad, Letters Rc.No.47/Ser.I/2026, Dt.29.08.2026.

&&&&

ORDER:

In the circumstances reported by the Director of School Education, Telangana, Hyderabad in the reference read above, and after careful examination of the matter, Government hereby make the following Full Additional Charge arrangements for the post of District Educational Officer in certain Districts of Telangana State for smooth functioning of District Administration, until further orders.

| Sl.No | Name of the Officer | Name of the District for FAC of the post of District Educational Officer |
|---|---|---|
| 1 | Sri N. Prashanth Reddy, Assistant Director, O/o DEO, Karimnagar | Warangal District. |
| 2 | Sri Ch. Srinivasa Rao, Assistant Director (presently Finance & Accounts Officer, O/o DEO, Nirmal) | Suryapet District. |
| 3 | Smt. D. Vasanthi, Deputy Educational Officer, Bhadradri Kothagudem | Khammam District (in place of Sri G. Sadanandam, Spl. Deputy Collector (LA, IPT & Railways) & FAC DEO Khammam) |
| 4 | Sri Shambu Prasad, Assistant Director, O/o the DEO Kothagudem | Bhadradri Kothagudem District. |

(P.T.

## పలు జిల్లాలకు కొత్త
# డీఈవోలు

హైద్రాబాద్, 28 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు జిల్లా విద్యాశాఖ అధికారులుగా (డీఈవో) పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాల విద్యాశాఖకు చెందిన జీవోఆర్టీ నంబర్ 175 ద్వారా ఈ నియామకాలు చేపట్టింది. జిల్లాల విద్యాశాఖ పరిపాలన సజావుగా కొనసాగించేందుకు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ బాధ్యతలు కొనసాగనున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం కరీంనగర్ డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎన్. ప్రశాంత్ రెడ్డిని వరంగల్ జిల్లా డీఈవోగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ డి. వాసంతిని ఖమ్మం జిల్లా డీఈవోగా, నిర్మల్ డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా, ప్రస్తుతం ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న చావా శ్రీనివాస రావును సూర్యాపేట జిల్లా డీఈవోగా, భద్రాద్రి కొత్తగూడెం డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న శంబు ప్రసాద్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఈవోగా నియమిస్తూ ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. పాఠశాల విద్యాశాఖలో జిల్లాల స్థాయిలో పరిపాలన, విద్యా కార్యక్రమాలు, పాఠశాలల నిర్వహణ తదితర అంశాలను సమన్వయం చేసేందుకు ఈ ఎఫ్ఏసీ బాధ్యతలను ప్రభుత్వం కేటాయించింది. తాజా ఉత్తర్వులతో వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు డీఈవోలుగా నలుగురు అధికారులకు బాధ్యతలు అప్పగించినట్లయింది.

## భగత్ సింగ్ ఆశయ సాధనకై
# యువత ఉద్యమించాలి



- మతోన్మాద, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్

కరీంనగర్ జిల్లా, 28 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులు షహీద్ భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా అసమానతలు లేని సమాజ నిర్మాణానికి యువత ముందుకు సాగుతూ ఉద్యమించాలని, భగత్ సింగ్ ఆశయాలు నేటి యువతరం ముందుకు తీసుకెళ్లి ఉద్యమించాలని యుగంధర్‌అన్నారు. భగత్ సింగ్ 119వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బోయవాడలో గల భగత్ సింగ్ విగ్రహానికి ఏఐవైఎఫ్ నాయకులు పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా పోరాడి, దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేస్తూ బ్రిటిషర్ల ఉరికంబాన్ని ముద్దాడి అమరత్వం పొందిన విప్లవ ధృవతార షహిద్ భగత్ సింగ్ అని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తితో నేటి సమాజంలో అసమానతలపై, అందరికీ సమాన హక్కులకై, మతోన్మాదంపై, సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా, దోపిడి, పీడన, అణిచివేత, కులమత లేని సమ సమాజ స్థాపనకై పోరాడుతూ అసమానతలు లేని సమాజ నిర్మాణానికి ముందుకు సాగుతూ యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కసిబోసుల సంతోష్ చారి, ఉపాధ్యక్షులు కాల్వ శ్రీనివాస్ యాదవ్, పినమల్ల విజయ భాస్కర్, నగర సహాయ కార్యదర్శి జువ్వాజితిరుపతి, జహీర్ ఖాన్,వర్ధన్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో పోటెత్తిన భక్తులు..



తిరుమల, 28 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

వైకుంఠం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం (సెప్టెంబర్ 27) నాడు శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. దీంతో స్వామివారి హుండీకి భారీగా కానుకలు సమకూరాయి. నిన్న మొత్తం 83,578 మంది దర్శించుకోగా.. ఒక్కరోజే శ్రీవారి హుండీ ఆదాయం రూ.5.7 కోట్లుగా నమోదైనట్టు తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) తెలిపింది. వీకెండ్ కావడంతో స్వామి వారి దర్శనం కోసం దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా వచ్చారు. దాంతో ఏడుకొండలవాడి ఖజానాకు ఈ కాసుల వర్షం కురిసింది.

**స్వామివారిని దర్శించుకున్న 83, 578 మంది...**

టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం సెప్టెంబర్ 27వ తేదీన మొత్తం 83,578 మంది శ్రీవారిని దర్శించుకున్నారు. వీరంతా స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. టీటీడీ వివరాల ప్రకారం సెప్టెంబర్ 27వ తేదీన మొత్తం 31,137 మంది తలనీలాలు సమర్పించారు. భక్తుల రద్దీతో లడ్డూ ప్రసాదం కూడా రికార్డుస్థాయిలో అమ్ముడయ్యింది. ఎప్పుడూ లేని విధంగా 4.39 లక్షల లడ్డూలను విక్రయించినట్టు టీటీడీ అధికారులు తెలిపారు. అలాగే 2.88 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం, తిరుమలలోని అశ్విని ఆస్పత్రిలో 3,631 మందికి వైద్య సేవలు అందించినట్టు టీటీడీ వెల్లడించింది.

**కొనసాగుతున్న రద్దీ...**

ఇక సోమవారం కూడా తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. కొండపై క్యూలైన్లన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. తిరుమల గిరులు గోవింద నామస్మరణతో మార్మోగిపోతున్నాయి. ప్రస్తుతం టోకెన్లు లేని భక్తులకు సర్వ దర్శనం దాదాపు 18 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు చెబుతున్నారు.

ఈ రద్దీని దృష్టిలో పెట్టుకుని తిరుమలకు వచ్చే భక్తులు తమ ప్రయాణ ప్రణాళికలను మార్చుకోవాలని టీటీడీ అధికారులు కోరుతున్నారు. కాగా దర్శనాల కోసం టికెట్ల ఆన్‌లైన్ బుకింగ్‌లో కూడా ఆలస్యం అవుతుంది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల టికెట్ల విషయంలో టీటీడీ వర్చువల్ క్యూ పద్ధతిని పాటిస్తుంది.



## కేటీఆర్ మహిళలను కన్నతల్లి
# లెక్క చూసుకున్నరు

సిరిసిల్ల, 28 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

సిద్దిపేటలో సభలు పెట్టి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తానంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ.. రేవంత్ సిరిసిల్లకి వచ్చి రాజన్నను దర్శించుకుని పాపప్రాప్తి చేసుకోవాలని తనదైన శైలిలో చురకలించారని తెలిసిందే. ఈ క్రమంలో సిరిసిల్లకు వస్తున్న రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ కూడా రాశారు. కాగా సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన నేపథ్యంలో స్థానిక మహిళలు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన ఓ మహిళ మాట్లాడుతూ.. చీరలు పంచే దగ్గర ఒక మహిళ చనిపోతే కేటీఆర్ కన్న కొడుకు లెక్క వచ్చి ఆమెను స్వయంగా ఎత్తుకొని పోయి దహన సంస్కారాల్లో పాల్గొన్నారు. కేటీఆర్ ఎక్కడ.. రేవంత్ రెడ్డి ఎక్కడ..? కేటీఆర్ మీదికి రేవంత్ రెడ్డి రానే రాడు. కేటీఆర్ మహిళలెవరినైనా కన్నతల్లి లెక్క చూసుకున్నడు. చెబుతున్నా కదా రేవంత్ రెడ్డి వేస్ట్ అని.. అక్కాచెల్లెళ్లు అనుడు తప్పించి మహిళలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని ఫైర్ అయింది.

# సచివాలయాల ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు అసాధ్యం.

అమరావతి, 28 సెప్టెంబర్‌జై భీమ్ న్యూస్



సచివాలయాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తున్నా ఎందుకు ఆందోళన చేపడుతున్నారో అర్థం కావడం లేదని మంత్రి డీఎస్‌బీవీ స్వామి అన్నారు. ఇప్పటికే 15 వేలమందికిపైగా ప్రమోషన్లు ఇచ్చామని, ఇతర డిమాండ్లపై దృష్టి సారించామని, అయినా సరే ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం సమంజసం కాదన్నారు. ఇదే సందర్భంలో సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడం అసాధ్యమని డీఎస్‌బీవీ స్వామి తేల్చి చెప్పారు. ఉద్యోగులు పరిస్థితులను అర్థం చేసుకుని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు సహకరించాలని కోరారు. సచివాలయాల ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించినా, వారి డిమాండ్లు ఆమోదించినా ఎందుకు ఆందోళన చేస్తున్నారో అర్థం కావడం లేదని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ (డీఎస్‌బీవీ) స్వామి అన్నారు. స్వర్ణ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉందని, అయినా సరే ధర్నాలు, నిరసనలు చేయడం వెనుక ఏ దుష్ట శక్తులు ఉన్నాయో తమకు తెలుసనని ఆయన అన్నారు. కొందరు కావాలనే ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తూ ఉద్యోగులు రెచ్చగొడుతున్నారని మంత్రి ఆరోపించారు. గత ప్రభుత్వం సర్వీస్ రూల్స్ లేకుండా నోటిఫికేషన్ ఇస్తే తాము దానిని సరి చేశామని, ఈ విషయాలను ఉద్యోగులు జాగ్రత్తగా గమనించాలని సూచించారు. ఇప్పటికే 15 వేల మందికిపైగా పదోన్నతులు ఇచ్చామని గుర్తు చేశారు.

**నోషనల్ ఇంక్రిమెంట్లుపై కీలక వ్యాఖ్యలు..**

సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడం అసాధ్యమని మంత్రి డీఎస్‌బీవీ స్వామి తేల్చి చెప్పారు. అసలు నోషనల్ ఇంక్రిమెంట్లు ఎవరికీ లేవని, వారికి మాత్రం ఎలా ఇవ్వాలని ప్రశ్నించారు. పైగా అనుమతి లేకుండా ఉద్యోగులు ధర్నా చేస్తామంటే సహించేది లేదన్నారు. తామేమి వివక్ష చూపడం లేదని, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులేనని అన్నారు. కేవలం రూ.15 వేలతో కొందరు ఉద్యోగులు రెండేళ్ల పాటు ఉద్యోగాలు చేశారని, అప్పుడేం మాట్లాడలేదు.. కానీ ఇప్పుడు నిరసనకు దిగారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక వర్గాన్ని రెచ్చగొట్టేలా ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సచివాలయ ఉద్యోగులతో చర్చించేందుకు తామెప్పుడూ సిద్ధమేనని డీఎస్‌బీవీ స్వామి అన్నారు. స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ నిర్ణయాలు, పరిస్థితులను అర్థం చేసుకుని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు సహకరించాలని కోరారు. విజయవాడలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. ప్రధానంగా జాబ్ సెక్యూరిటీ, వేతనాలు, బకాయిలు, బదిలీలు, అదనపు పనిభారం, సర్వీస్ రూల్స్, ప్రమోషన్లు, రెగ్యులరైజేషన్, ఇంక్రిమెంట్ల అంశాలపై ఉద్యోగులు ప్రభుత్వం నుంచి సమాధానం కోరుతున్నారు. అలాగే ఉద్యోగ ప్రతినిధులను చర్చలకు పిలిచి స్పష్టమైన లిఖితపూర్వకమైన హామీ ఇవ్వాలని కోరుతున్నారు. తమ న్యాయపరమైన డిమాండ్లను ఆమోదించాలంటున్నారు.

## మోకా ఆనంద సాగర్‌కు బాధ్యతలు

# అప్పగించిన టీడీపీ అధిష్టానం

**అమరావతి,28 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

తెలుగుదేశం పార్టీ అధిష్టానం మరో నియోజకవర్గానికి ఇంఛార్జ్‌ను నియమించింది. 2024 ఎన్నికల తర్వాత ఇంఛార్జ్ లేకుండా పెండింగ్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్‌గా మోకా ఆనంద సాగర్‌ను నియమించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పి గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్‌గా మోకా ఆనంద సాగర్‌ను నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, గన్నవరం నియోజకవర్గ కో-కన్వీనర్‌గా పనిచేశారు. ఆనంద సాగర్ 1994లో ముమ్మిడివరం నియోజకవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు.పి.గన్నవరం నియోజకవర్గ ఇంచార్జ్‌గా తనకు బాధ్యతలు అప్పగించి తనపై నమ్మకం ఉంచినందుకు టీడీపీ అధినేత చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్‌తో పాటూ పార్టీ నేతలకు మోకా ఆనంద్ సాగర్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అప్పగించిన ఈ బాధ్యతను పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, నాయకత్వం చూపిన మార్గంలో నడుస్తూ, కార్యకర్తలకు అండగా నిలుస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ సమర్థవంతంగా నిర్వర్తించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పి గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు.2024 ఎన్నికల సమయంలో పి గన్నవరం టికెట్ విషయంలో వివాదం రేగింది. పి గన్నవరం టీడీపీ అభ్యర్థిగా మహాసేన రాజేష్ ను ప్రకటించగా.. ఆయన గతంలో చేసిన వ్యాఖ్యలు, ఇతర అంశాలపై స్థానికంగా టీడీపీ, జనసేన శ్రేణులు, పలు సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత, నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో మహాసేన రాజేష్ తప్పుకున్నారు.. దీంతో ఆ టికెట్‌ను జనసేన పార్టీకి కేటాయించారు. 2024 ఎన్నికల్లో గిడ్డి సత్యనారాయణ ఎమ్మెల్యేగా విజయం సాధించారు.. అప్పటి నుంచి టీడీపీకి ఆ నియోజకవర్గంలో ఇంఛార్జ్ లేకుండా పోయారు. రెండు, మూడు నెలలుగా పి గన్నవరం నియోజకవర్గానికి టీడీపీ ఇంఛార్జ్‌ను నియమిస్తారనే చర్చ జరుగుతోంది.గన్నవరం నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ రేసులో మహాసేన రాజేష్, మోకా ఆనంద్ సాగర్‌తో పాటుగా పలువురి పేర్లు వినిపించాయి. మహాసేన రాజేష్ కూడా కొద్దిరోజుల క్రితం ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు.. త్వరలోనే శుభవార్త వింటారని చెప్పుకొచ్చారు. తన కష్టానికి తగిన ప్రతిఫలం రాబోతుందని ప్రకటించారు. ఆ సమయంలో పి గన్నవరం ఇంఛార్జ్ పదవి ఇస్తారా అనే చర్చ జరిగింది.. అయితే తాజాగా మోకా ఆనంద్ సాగర్‌కు ఆ పదవి దక్కింది. తాజాగా మహాసేన రాజేష్ ఓ పోస్ట్ పెట్టారు.. 'ఈ గ్యాప్ నా జీవితానికి ఒక టీ బ్రేక్ లాంటిది అంతే.. రెట్టింపు వేగంతో ప్రజల్లోకి తిరిగివస్తాను. చంద్రబాబు, నారా



లోకేష్, పవన్ కళ్యాణ్ పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది.. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల నాయకత్వం నిలబెట్టడం కోసం పనిచేసే ప్రతీ ఒక్కరు రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం, పనిచేస్తున్నారు అని అర్థం' అంటూ చిన్న బ్రేక్ తీసుకుంటున్నట్లుగా చెప్పుకొచ్చారు.



## పట్టభద్రులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**సూర్యాపేట, 28 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్) :**

పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి కోరారు. పట్టభద్రుల న్నికలను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రం వాణిజ్య భవన్ సెంటర్లో ఓటర్ నమోదు కేంద్రాన్ని (హెల్ప్ డెస్క్) ఆయన ప్రారంభించి , సతీసమేతంగా ఓటు హక్కు నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పోరాట పటిమ ఎట్లా కొనసాగుతుందో ప్రతి పట్టభద్రుడు గమనించాలని సూ చించారు. గతంలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్ లిస్టు పూర్తిగా రద్దయిందని, పాత, కొత్త ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ప్రారం భించామని వెల్లడించారు. అందుకోసం కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేశామని తెలిపారు. విశ్రాంత ఉద్యో గులు, ప్రస్తుత ఉద్యోగులు, నిరుద్యోగ యువత, వ్యాపారులు పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.



## ఖైరతాబాద్‌లో దిమ్మతిరిగే రిజల్ట్..?

**హైదరాబాద్,28 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

ఖైరతాబాద్ బైఎలక్షన్‌పై మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలకు తెరతీశారు. ఖైరతాబాద్‌లో ఎవరూ ఊహించని విధంగా దిమ్మతిరిగే ఫలితం వస్తుందని జోస్యం చెప్పారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రభావం ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉండదని తేల్చి చెప్పారు. ఉపఎన్నికలో దిమ్మతిరిగే రిజల్ట్ వస్తుందని.. ఎవడు కొడితే మైండ్ బ్లాక్ అవుతుందో అలా ఉంటుంది అంటూ మహేష్ బాబు 'పోకిరి' సినిమాలోని డైలాగ్‌ను దానం నాగేందర్ వినిపించారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న దానం నాగేందర్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కారణంగా ఖైరతాబాద్‌లో ఓటర్ల సంఖ్య గణనీయంగా మారిన నేపథ్యంలో దానం నాగేందర్ స్పందించారు. ఎస్ఐఆర్ ప్రభావం ఖైరతాబాద్ ఉపఎన్నికపై ఉండదని పేర్కొన్నారు. ప్రజల మద్దతు తనకు ఉంటుందని చెబుతూ.. రాబోయే ఉపఎన్నికలో ఫలితాలు అందరినీ ఆశ్చర్యపరిచేలా ఉంటాయని వ్యాఖ్యానించారు.అయితే ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియతో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పు చోటుచేసుకుంది. ఎస్ఐఆర్‌కు ముందు ఖైరతాబాద్ నియోజకవర్గంలో 2,93,667 మంది ఓటర్లు ఉండగా.. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో ఆ సంఖ్య 1,70,195కు తగ్గింది. అంటే 1.23 లక్షలకు పైగా పేర్లు డ్రాఫ్ట్ జాబితాలో లేకుండా పోయాయని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ డ్రాఫ్ట్ జాబితాలో చోటు చేసుకున్న ఈ మార్పులపై రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి.ఈ క్రమంలోనే ఖైరతాబాద్ ఉపఎన్నిక గురించి దిమ్మతిరిగే ఫలితం వస్తుంది అంటూ దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సుప్రీంకోర్టు ఇటీవల ఆయన అనర్హతను సమర్థించడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ క్రమంలోనే ఆయనను 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచి అనర్హుడిగా హైకోర్టు ప్రకటించగా.. సుప్రీంకోర్టు కూడా ఆ తీర్పులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది.ఇదే సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం, బీజేపీపై దానం నాగేందర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని బీజేపీ ఓటు చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గెలుపుపైనా దానం నాగేందర్ ఓటు చోరీ ఆరోపణలు చేశారు. ఇక కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని దానం నాగేందర్ డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఉన్న లోపాలను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుని పరిశీలించాలని కోరారు. అవసరమైతే జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మంచిర్యాల జిల్లాలో లారీ-ఆటో ఢీ..

**మంచిర్యాల జిల్లా, 28 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

మంచిర్యాల జిల్లాలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై నస్పూర్ గేట్ సమీపంలో లారీ, ఆటో ఢీకొన్న ఘటనలో ముగ్గురు యువతులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడగా.. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదం ధాటికి ఆటో పూర్తిగా నుజ్జునుజ్జు అయినట్లు స్థానికులు వెల్లడించారు. గాయపడిన వారిని వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఘటనతో ముగ్గురు మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.మంచిర్యాల పట్టణంలో ఉన్న ఓ షాపింగ్ మాల్‌లో పనిచేయడానికి యువ తులు వెళ్తుండగా.. వారు ప్రయాణిస్తున్న ఆటో ప్రమాదానికి గురైంది. మందమర్రి మండలంలోని గుడిపెల్లి, పొన్నారం గ్రామాలకు చెందిన వారు ఉదయాన్నే ఆటోలో విధులకు బయల్దేరారని స్థానికులు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఆటో నస్పూర్ గేట్ వద్దకు చేరుకున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులను అత్తిలి సౌందర్య, చింతకుంట లక్ష్మితో పాటు మరో మహిళగా పోలీసులు గుర్తించినట్లు పేర్కొన్నారు.ప్రమాదానికి సంబంధించి ప్రాథమికంగా రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. మరో రిపోర్ట్ ప్ర కారం నస్పూర్ గేట్ వద్ద ఆటో డ్రైవర్ అకస్మాత్తుగా యూ టర్న్ తీసుకునే ప్రయత్నం చేయడంతో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఒక బైక్ అకస్మాత్తుగా ఆటోకు అడ్డంగా రావడంతో.. ఆ బైక్‌ను తప్పించే ప్రయత్నంలో ఆటో డ్రైవర్ వాహనాన్ని పక్కకు తిప్పాడని.. అదే సమయంలో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టి నట్లు చెబుతున్నారు. ఈ రెండు వాదనల్లో ఏది వాస్తవం అనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో ఆటో పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఆటోలో చిక్కుకున్న వారిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. ముగ్గురు యువతులు అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. నస్పూర్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలిం చారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలిం చారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తొలి దశలో జిల్లాకు 70 గ్రామాలు, భూభారతి లక్ష్యం..!

**హైదరాబాద్,28 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సమగ్ర రీసర్వే చేపడుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూ భారతి కింద తొలి దశలో ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాల్లో సర్వే చేయనున్నట్లు వెల్లడించారు. నక్షాలు అందుబాటులో లేని మరో 413 గ్రామాలను కూడా దశలవారీగా సర్వే చేయనున్నట్లు చెప్పారు. ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు, జియో కోఆర్డినేట్స్‌తో మ్యాప్, ఎల్‌పీఎం నంబర్ అందించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలు, పాత రికార్డుల లోపాలు, అబాది ఆస్తుల సమస్యలను కూడా సర్వే ద్వారా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపైనా మంత్రి కీలక వివరాలు వెల్లడించారు.దశాబ్దాలుగా పరిష్కారం కాకుండా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. భూముల హద్దులు, పాత రికార్డుల్లో తప్పులు, సాదాబైనామాలు, అబాది ఆస్తులు వంటి సమస్యలకు సమగ్ర భూ సర్వే ద్వారా పరిష్కారం చూపవచ్చని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీసర్వే కీలక మార్గమని ఆయన పేర్కొన్నారు.

వనపర్తిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, హౌసింగ్ శాఖలపై సమీక్ష నిర్వహించిన తర్వాత మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొ ంటున్న భూ సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. వనపర్తిలో రెవెన్యూ అంశాలపై ఉన్నతాధికారులతో సమీ క్ష నిర్వహించారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా తొలి దశలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి సమగ్ర భూ సర్వే చేపడుతున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర




వ్యాప్తంగా నక్షాలు అందుబాటులో లేని మరో 413 రెవెన్యూ గ్రామాలను కూడా దశలవారీగా సర్వే చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు కల్పించడంతో పాటు జియో కోఆర్డినేట్స్‌తో కూడిన మ్యాప్, ఎల్‌పీఎం నంబర్ అందించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి చెప్పారు. సర్వే పూర్తి అయిన తర్వాత భూ యజమానులకు భూమికి సంబంధించిన వివరాలను మరింత స్పష్టంగా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే తెలంగాణలో భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి రీసర్వేను రాష్ట్ర ప్రభుత్వం వినియోగిస్తోంది. ఇటీవల మహబూబాబాద్ జిల్లాలో రీసర్వే పూర్తయిన అసైన్డ్ భూములకు సంబంధించిన రైతులకు పట్టాదార్ పాస్‌బుక్కులు అందించినట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

భూ సర్వే ప్రక్రియను వేగ వంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యాధు నిక సాంకేతిక పరికరాలను సమకూ ర్చుతోందని పొంగులేటి తెలిపారు. తొలి దశలో కొనుగోలు చేసిన రోవర్లతో పాటు రెండో దశలో అదనపు రోవర్లను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. జిల్లాల అవసరాలకు అనుగుణంగా వాటిని కేటాయిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా వేలాది మంది సర్వేయర్లకు లైసెన్సులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో సర్వే పనులను వేగవంతం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజకీయ ప్రచారాలకు దూరంగా ఉండి ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వాములై రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించేలా పనిచేయాలని సర్వేయర్లకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలు, పాత రెవెన్యూ రికార్డుల్లోని లోపాలు, అబాది ఆస్తుల వివరాలు వంటి సమస్యలను సమగ్ర సర్వే ద్వారా పరిష్కరించే అవకాశం ఉందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. దశాబ్దాలుగా భూమిని సాగు చేస్తున్నప్పటికీ సరైన టైటిల్ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను కూడా గుర్తించి..

నిబంధనల ప్రకారం సమ స్యలను త్వరగా పరిష్కరించాలని అధికారు లను ఆదేశించినట్లు చెప్పారు.గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, నివాస ప్రాంతాలు, అబాది ఆస్తులకు సంబంధించి గతంలో స్పష్టమైన మ్యాపింగ్ లేకపోయిన సందర్భాలు ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇకపై సర్వే ద్వారా ప్రతి ఆస్తి విస్తీర్ణం, హద్దులు వంటి వివరాలను మ్యాప్‌తో సహా రికార్డుల్లో పొందుపరచనున్నట్లు చెప్పారు. ధరణి వ్యవస్థ కారణంగా ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగిస్తూ భూ భారతి ద్వారా మరింత పారదర్శకమైన భూ రికార్డుల వ్యవస్థను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి తెలిపారు. ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు, మ్యాప్, జియో కోఆర్డినేట్స్ వంటి వివరాలు అందుబాటులో ఉంటే భవిష్యత్తులో హద్దులు, యాజమాన్యానికి సంబంధించిన వివాదాలను తగ్గించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది.భూ సమస్యలను కార్యాలయాల్లో కూర్చొని కాకుండా ప్రజల కోణంలో పరిశీలించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సమస్యల్లో కొన్ని ఇప్పటికే పరిష్కరించామని, మిగిలిన వాటిని కూడా నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంతో పాటు పేదల సొంతింటి కలను నెరవేర్చడంపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. తొలి విడతలో మంజూరైన 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో 2 లక్షలకు పైగా ఇళ్లు పూర్తి అయినట్లు చెప్పారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని కూడా పూర్తి చేస్తామని తెలిపారు.

రెండో విడతలో నిర్మాణం ప్రారంభించే ఇళ్లలో గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పేదల ఇళ్లకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు మంత్రి పొంగులేటి చెప్పారు. రెండో విడతలో అవకాశం రాని అర్హులైన పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మూడో, నాలుగో విడతల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.మొత్తంగా భూ భారతి కింద చేపడుతున్న రీసర్వే ద్వారా పాత భూ రికార్డుల్లోని సమస్యలను గుర్తించి, భూముల హద్దులు, మ్యాపింగ్, యాజమాన్య వివరా లను మరింత స్పష్టంగా నమోదు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రక్రియ పూర్తి అయితే భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
మంగళవారం 29- 09- 2026
www.jaibheemtv.com


## క్యాన్సర్ చికిత్సలో కొత్త పరీక్షా పరికరం..!

జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :

అండాశయ క్యాన్సర్ చికిత్సలో వ్యాధి శరీరంలో ఎంతవరకు వ్యాపించిందో ముందుగానే కచ్చితంగా తెలుసు కోవడం చాలా కీలకం. ముఖ్యంగా పొత్తికడు పులోని అవయ వాలను కప్పి ఉండే పలుచని పొర అయిన పెరిటోని యంలోకి క్యాన్సర్ వ్యాపించినప్పుడు చిన్నచిన్న కణితి ముద్దలను సాధారణ స్కాన్ల ద్వారా గుర్తించడం కొన్నిసార్లు కష్టంగా ఉంటుంది. కొత్త తరహా స్కాన్ అండాశయ క్యాన్సర్ వ్యాప్తిని మరింత స్పష్టంగా గుర్తించేందుకు ఉపయోగపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. బెంగళూరులో 200 మంది అండా శయ క్యాన్సర్ బాధితులపై నిర్వహించిన అధ్య యన ంలో సాధారణ కాంట్రాస్ట్ సీటీ స్కాన్‌తో పోలిస్తే మెరు గైన ఫలితాలను చూపించింది.

**వ్యాధి తీవ్రతను 39 పాయింట్లతో అంచనా..**

అండాశయ క్యాన్సర్ నిర్ధారణ సమయంలో 70 శాతానికి పైగా కేసుల్లో పెరిటోనియంలోకి క్యాన్సర్ వ్యాప్తి ఉన్నట్లు అ ధ్యయనం వెల్లడించింది. దీనివల్ల పొత్తికడుపు ఉబ్బరం, నొ ప్పి, మల విసర్జనలో మా ర్పులు వంటి సమస్యలు వచ్చే అవ కాశం ఉంది. అయితే లక్షణాలను బట్టి మాత్రమే వ్యాధి ఎంతవరకు వ్యాపించిందో అంచనా వేయడం సాధ్యం కాదు. అం దుకే వైద్యులు పెరిటోనియల్ క్యాన్సర్ ఇండెక్స్ ద్వారా పొత్తికడుపులోని 13 ప్రాంతాలను పరిశీలించి, వ్యాధి తీవ్రత ను గరిష్ఠంగా 39 పాయింట్ల వరకు అంచనా వేస్తారు. ము ఖ్యంగా పేగులు, మెసెంటరీ, పొత్తికడుపు పైభాగంలోని కొన్ని ప్రాంతాల్లో క్యాన్సర్ ఉంటే పూర్తిగా తొలగించడం కష్టమ వుతుంది. స్కాన్‌లో వ్యాధి తీవ్రత తక్కువగా కనిపిస్తే, శస్త్రచి కిత్స సమయంలో పూర్తిగా తొలగించడం సాధ్యం కాదని తేలే పరిస్థితి ఏర్పడుతుం ది.బెంగళూరులో మే 2024 నుంచి ఏప్రిల్ 2025 మధ్య నిర్వహించిన అధ్యయనంలో ప్రతి ఒక్కరికీ,సా ధారణ కాంట్రాస్ట్ సీటీ రెండింటినీ చేశారు. శస్త్రచి కిత్స సమయంలో కనిపించిన వ్యాధి స్థితితో స్కాన్ ఫలితా లను పోల్చారు. పెరిటోనియంలో క్యాన్సర్‌ను గుర్తించ డంలో సున్నితత్వం 81.8 శాతంగా ఉండగా, సాధార ణ సీటీకి ఇది 54.6 శాతంగా ఉంది. మొత్తం నిర్ధారణ కచ్చితత్వంలో 86 శాతం, సీటీలో 78 శాతంగా నమో దైంది. ముఖ్యంగా పొత్తిక డుపు పైభాగంలో సున్నిత త్వం 76.5 శాతంగా ఉండగా, సీటీలో కేవలం 23.5 శాతంగా ఉంది. చిన్న పేగు, మెసెంటరీ ప్రాంత ల్లోనూ మెరుగ్గా క్యాన్సర్‌ను గుర్తించింది. సాధారణ సీటీతో పోలిస్తే క్యాన్సర్ వ్యాప్తిని మరింత దగ్గరగా అంచనా వేసినట్లు అధ్యయనం తెలిపింది. ప్రత్యేకత ఏమిటంటే, ఇది కేవలం కణితి పరిమాణం, ఆకారం పై ఆధారపడ కుండా క్యాన్సర్ చుట్టూ ఉండే కణజాలం లోని ఫైబ్రోబ్లాస్ట్ యాక్టివేషన్ ప్రోటీన్ ను లక్ష్యంగా చేసుకుంటుంది. సాధారణ పేగుల్లో దీని శోషణ తక్కు వగా ఉండడం, పరీక్షకు ముందు ఉపవాసం అవసరం లేకపోవడం వంటి ప్రయోజనాలు కూ డా ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఇది సాధారణ స్కాన్లు, శస్త్ర చికిత్స సమయంలో చేసే అంచనా లేదా వైద్య బృందం నిర్ణ యానికి ప్రత్యామ్నాయం కాదు. ఈ పరిశోధన ఒకే కేంద్రం లో నిర్వహించబడడం, ఎక్కువ మంది రోగు లకు స్కాన్‌కు ముందు కీమోథెరపీ ఇవ్వడం వంటి పరిమితులు ఉన్నాయి. వల్ల అవసరం లేని శస్త్రచికిత్స లు నిజంగా ఎంతవరకు తగ్గు తాయో తెలుసుకోవడానికి మరిన్ని పెద్దస్థాయి పరిశోధనలు అవసరమని అధ్యయనం పేర్కొంది.

## పెరుగుతున్న డెంగ్యూ, విష జ్వరాల కేసులు..

జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :

వాతావరణ పరిస్థితుల్లో చోటుచేసుకుంటున్న అనూహ్య మార్పులు భారత్‌లో డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులతోపాటు వేడి సంబంధిత అనారోగ్యాల ముప్పును కూడా పెంచుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. ఎల్‌నినో ప్రభావంతో సాధారణానికి భిన్నమైన ఉష్ణోగ్రతలు, ఎక్కువ కాలం కొనసాగే పొడి వాతావరణం, అకస్మాత్తుగా కురిసే భారీ వర్షాలు నమోదవుతున్నాయి. దీంతో వర్షాకాల వ్యాధులు, తీవ్రమైన వేడి కారణంగా వచ్చే ఆరోగ్య సమస్యలు ఒకేసారి పెరిగే పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికే ఢిల్లీలో ఆగస్టు నెలలో 90 కొత్త డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. దీంతో ఆ సీజన్‌లో నమోదైన మొత్తం కేసుల సంఖ్య 311కి చేరింది. అదే సమయంలో మలేరియా కేసులు జూలైలో 17 నుంచి ఆగస్టులో 53కి పెరిగాయి.



ఎల్‌నినో కారణంగా ఏర్పడే వాతావరణ మార్పులు దోమల వృద్ధి, వ్యాధుల వ్యాప్తిపై ప్రభావం చూపుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ఏడిస్ ఈజిప్టై దోమలో డెంగ్యూ వైరస్ అభివృద్ధి చెందే వేగం పెరుగుతుంది. మరోవైపు అసమాన వర్షపాతం కారణంగా ఇళ్లలోని నీటి నిల్వలు, కూలర్ల ట్రేలు, పూల కుండీల కింద ఉండే పాత్రలు, నిర్మాణ ప్రాంతాలు, కాలువల్లో నీరు నిలిచిపోతుంది. ఇవి దోమల పెరుగుదలకు అనుకూల ప్రాంతాలుగా మారుతాయి. అధిక ఉష్ణోగ్రతలు, పొడి వాతావరణం కలిసినప్పుడు వడదెబ్బ, శరీరంలో నీరు తగ్గిపోవడం, తీవ్రమైన వేడి కారణంగా ఇతర ఆరోగ్య సమస్యలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది.వేడి కారణంగా వచ్చే అనారోగ్యాలు, డెంగ్యూ లక్షణాలు కొన్ని సందర్భాల్లో ఒకేలా కనిపిస్తాయి. తీవ్రమైన వేడి వల్ల అలసట, తల తిరగడం, వేగంగా గుండె కొట్టుకోవడం, కండరాల్లో తీవ్రమైన నొప్పులు, గందరగోళం, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. డెంగ్యూ విషయంలో అధిక జ్వరం, కళ్ల వెనుక తీవ్రమైన నొప్పి, కీళ్లు, కండరాల్లో నొప్పులు, చర్మంపై దద్దుర్లు, వాంతులు లేదా వికారం, రక్తంలోని ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. లక్షణాలు కనిపించినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహా తీసుకోవడం అవసరం.

**జాగ్రత్తలు తప్పనిసరి..**

డెంగ్యూ, వేడి సంబంధిత అనారోగ్యాల నుంచి రక్షణ పొందేందుకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. వారానికి కనీసం ఒకసారి నీటి నిల్వ పాత్రలు, కూలర్ల ట్రేలు, పూల కుండీల కింద ఉండే పాత్రలను ఖాళీ చేసి శుభ్రంగా కడిగి ఆరబెట్టాలి. దోమల నివారణకు తగిన దోమల వికర్షకాలను ఉపయోగించడం, కిటికీలు, తలుపులకు మెష్ ఏర్పాటు చేసుకోవడం, పూర్తిగా శరీరాన్ని కప్పే పలుచని దుస్తులు ధరించడం ఉపయోగకరంగా ఉంటుంది. వేడి ఎక్కువగా ఉండే మధ్యాహ్న సమయంలో బయట శారీరక శ్రమను తగ్గించి, తగినంత నీరు, ఓఆర్‌ఎస్, కొబ్బరి నీరు లేదా ఎలక్ట్రోలైట్ ద్రవాలు తీసుకోవాలి. అలాగే బహిరంగ కాలువలు, నీరు పొంగిపొర్లే ట్యాంకులు, పేరుకుపోయిన చెత్త వంటి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చు.

## మూత్రాశయ ఇన్‌ఫెక్షన్ ఉంటే సెప్సిస్ వస్తుందా..?

జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :

మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ (యూటీఐ) సా ధారణంగా చికిత్సతో తగ్గిపోయే సమస్యే. మూత్రం పోసేటప్పుడు మంట, తరచూ మూత్ర విసర్జన, కింది పొత్తికడుపులో అసౌ కర్యం, మూత్రం మసకగా లేదా దుర్వా సనతో ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తా యి. చాలా సందర్భాల్లో ఇన్ఫెక్షన్ మూత్రా శ యానికే పరిమితమవుతుంది. అయితే ఇన్ఫె క్షన్‌ను నిర్లక్ష్యం చేయడం లేదా తీవ్రమైన లక్షణాలు కనిపించినా చికిత్స ఆలస్యం చే యడం వల్ల కొన్ని సందర్భాల్లో పరిస్థితి తీవ్ర మవుతుంది. ఇన్ఫెక్షన్ మూత్రాశయం నుంచి మూత్రపిండాలకు చేరి, అక్కడి నుంచి రక్తం లోకి బ్యాక్టీరియా ప్రవేశిస్తే సెప్సిస్‌కు దారితీ సే అవకాశం ఉంటుంది. ఇది శరీరంలోని ముఖ్యమైన అవయవాల పనితీరును దెబ్బతీ సే తీవ్రమైన పరిస్థితి. అయితే ప్రతి యూ టీఐ సెప్సిస్‌గా మారుతుందని కాదు. ఇన్ఫె క్షన్ మూత్రపిండాలకు చేరినప్పుడు లక్షణా ల్లో మార్పు కనిపిస్తుంది. జ్వరం, చలి, వెన్ను లేదా పక్కటెముకల కింద నొప్పి, వికారం, వాంతులు, తీవ్రమైన నీరసం వంటి లక్ష ణాలు వస్తాయి. కొందరిలో మూత్రం పోసే టప్పుడు మంట, తరచూ మూత్రం రావడం కొనసాగుతుండగా, మరికొందరిలో ప్రధా నంగా జ్వరం, బలహీనత మాత్రమే కనిపిస్తా యి. బ్యాక్టీరియా రక్తంలోకి చేరినప్పుడు శరీ రమంతా ప్రభావితమయ్యే ప్రతిచర్య మొదల వుతుంది. రక్తపోటు పడిపోవడం, గుండె వేగం పెరగడం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు లేదా మెదడు వంటి అవయవాల పనితీరు దెబ్బతినడం వంటి పరిస్థితులు ఏర్పడతాయి. వృద్ధులు, మధుమేహం ఉన్న వారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి ఉన్న వారు మరింత జాగ్రత్తగా ఉండాలి.



**ఎప్పుడు తీవ్రమవుతుంది..**

మూత్ర నాళాల్లో అడ్డంకులు ఉన్నవారిలో కూడా ఇన్ఫెక్షన్ నియంత్రించడం కష్టమవు తుంది. మూత్రపిండాల్లో రాళ్లు, పురుషుల్లో ప్రోస్టేట్ పరిమాణం పెరగడం, మూత్ర వ్యవ స్థలో నిర్మాణపరమైన సమస్యలు, మూత్ర కాథెటర్ ఉపయోగించడం వంటి పరిస్థితులు ప్రమాదాన్ని పెంచుతాయి. గర్భిణీల్లో కూడా యూటీఐ మూత్రపిండాల ఇన్ఫెక్షన్‌గా మారే అవకాశం ఎక్కువగా ఉండడంతో ప్రత్యేక శ్రద్ధ అవసరం. మూత్ర సంబంధిత లక్షణాలతో పాటు జ్వరం లేదా చలి, వెన్ను లేదా పక్క భాగంలో నొప్పి, పదేపదే వాంతులు, తీవ్రమైన బలహీనత, తల తిరగడం, గందరగోళం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. మూత్రం చాలా తక్కువగా రావడం, వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకో వడంలో ఇబ్బంది లేదా పరిస్థితి వేగంగా దిగజారుతున్నట్లు అనిపించడం అత్యవసర వైద్య సహాయం అవసరమయ్యే సంకేతాలు. సెప్సిస్ అనుమానం ఉంటే వైద్యులు రక్తపో టు, గుండె వేగం, శ్వాస వేగం, శరీర ఉష్ణోగ్రత, ఆక్సిజన్ స్థాయిలను పరిశీలిస్తా రు. రక్తం, మూత్ర పరీక్షలతో ఇన్ఫెక్షన్ తీవ్ర తను అంచనా వేస్తారు. మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర ప్రవాహానికి అడ్డంకి ఉందని అనుమానం ఉంటే అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్ వంటి పరీక్షలు చేస్తారు. బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు వైద్యుల సూచన మేరకు యాంటీబయాటిక్స్ ఇస్తారు. తీవ్రమైన పరిస్థితుల్లో ఆసుపత్రిలో సిర ద్వారా మందులు, ద్రవాలు ఇవ్వాల్సి వస్తుంది. పాత అనారోగ్యానికి మిగిలిన యాంటీబయాటిక్స్‌ను స్వయంగా వాడకూడదు. సరైన మందు, మోతాదు, వ్యవధి కోసం అవస రమైతే మూత్ర పరీక్ష, మూత్ర కల్చర్ పరీక్షలు చేస్తారు. సాధారణ యూటీఐ సాధారణంగా సెప్సిస్‌గా మారదు. అయితే లక్షణాలు తీవ్రమవుతున్నప్పుడు చికిత్స ఆలస్యం చేయకుండా ముందుగానే వైద్య సహాయం పొందడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.